


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

గురువారం 27 నవంబర్ 2025

పేజీలు - 08


## రైతుల గోడు పట్టని

# కూటమి సర్కార్



**వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయం పండుగలా జరిగింది**

**18 నెలలు గడుస్తున్న బనానా కోల్డ్ స్టోరేజ్ ఇంకా పనిచేయడం లేదు**

**కరెంటు చార్జీలు కట్టాల్సి వస్తుందని కోల్డ్ స్టోరేజ్‌ని ఆపివేశారు**

**కరోనా సమయంలో అరటి రైతులను ఆదుకున్న ఘనత వైకాపాదే**

**అరటి తోటలు పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ సీఎం**

పులివెందుల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయం ఒక పండుగలా జరిగిందని ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం ఆ వ్యవసాయాన్ని దండుగు లా మారుస్తుందని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పులివెందుల పర్యటనలో భాగంగా ఆయన వైసీపీ కార్యకర్తలు నాయకులతో పార్టీ కార్యక్రమాలపై చర్చించారు.

అనంతరం పలు శుభకార్యాలలో పాల్గొని బ్రాహ్మణపల్లి నల్లపు రెడ్డి పల్లె సమీపంలోని అరటి తోటలను పరిశీలించి రైతుల సమస్యలను అని తెలుసుకున్నారు. ఎకరా అరటి పంటకు ఎంత పెట్టుబడి పెట్టారని , దిగుమతులు ఏ విధంగా ఉన్నాయని, ప్రస్తుతం టన్ను అరటికాయలు ధరలు ఎలా ఉన్నాయి అని రైతులను అడిగి తెలుసుకున్నారు. కనీసం అరటికాయలను కొనుగోలు చేసే వ్యాపారులు ముందుకు రాలేదని, టన్ను వేయి రూపాయల కంటే అడిగేవారు లేరని రైతులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డితో తమ సమస్యలను ఏ కరువు పెట్టుకున్నారు. అనంతరం రైతుల కోసం నిర్మించిన అరటి కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ ..మిగతా 2పేజీలో

## ఘనంగా భారత రాజ్యాంగ..

# దినోత్సవ వేడుకలు



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పులివెందులలో.. జిల్లా కేంద్రంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అన్ని మండల కేంద్రాల్లోనూ అధికారులు ఈ వేడుకలు నిర్వహించారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం ముఖ్య భూమిక పోషిస్తుందని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా సచివాలయంలోని ..మిగతా 2పేజీలో

## భారత రాజ్యాంగాన్ని గౌరవించడం

# మన అందరి బాధ్యత

**ఎస్పీ నచికేత్ విశ్వనాథ్**



కడప క్రైమ్ మేజర్‌న్యూస్: ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన దేశాన్ని ఒక తాటిపై నడిపిన ఘనత మన ..మిగతా 2పేజీలో

## కార్మిక సంఘాల కన్నెర్ర

**ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేస్తే ఉద్యమిస్తాం**



4లో

## అనకాపల్లి ఎంపీ

# సీఎం రమేష్‌కు మాతృవియోగం



2లో

## జగన్ రైతులకు

# ఒరగబెట్టింది లేదు

**రైతు పక్షపాతి చంద్రబాబు**

**టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి**




కడప రూరల్ మేజర్ న్యూస్: వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో రైతులకు వరగబెట్టింది ఏమీ లేదని, పార్టీ ఉనికి కోసం మూడు రోజుల పులివెందుల పర్యటనలో రైతులు పండించిన పంటలకు మద్దతు లేదని ముసలి కన్నీరు కారుస్తున్నారని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకానగర్‌లో ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని చెప్పారు. అధికారంలో పరిశ్రమలను రాష్ట్రం నుండి ..మిగతా 2పేజీలో

## ప్రకృతి సాగుతో..

# ఆరోగ్య భాగ్యం!

3లో



# ఘనంగా భారత రాజ్యాంగ.. దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అనంతరం పిజిఆర్ఎస్ హాల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశంలో రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం తో పాటు సాంఘిక, ఆర్థిక,రాజకీయ సమానత్వం అందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులందరూ ప్రతిజ్ఞ చేశారు. ఓఎస్డీ వెంకటపతి, ఏఓ విజయ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సరస్వతి,మెప్మా పీడీ కిరణ్ కుమార్, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌నాయుడుకు మాతృవియోగం

(మొదటి పేజీ తరువాయి)



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్‌నాయుడు మాతృమూర్తి చింతకుంట రత్నమ్మ కన్నుమూశారు. ఆమె వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతూ బుధవారం తుది శ్వాస విడిచారు. మాతృవియోగ వార్తతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అభిమానులు తీవ్ర విషాదంలో మునిగి పోయారు. పోట్ల దుర్తి గ్రామంలో గురువారం ఉదయం చింతకుంట రత్నమ్మ అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పలువురు పోట్ల దుర్తి గ్రామానికి వచ్చి సంతాపం తెలియజేశారు.వీరిలో ప్రొద్దుటూరుఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి, పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి తదితరులు సంతాపం తెలియజేశారు.

## భారత రాజ్యాంగాన్ని గౌరవించడం మన అందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగంకే దక్కుతుందని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. 76 వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. శ్రీ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకుని వారి త్యాగాలను ఈ సందర్భంగా వివరిం చారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగాన్ని ఆమో దించిన నవంబర్ 26ను జ్ఞాపకం చేసుకుంటూ ప్రతి సంవత్సరం 'సంవిధాన్ దివస్' పేరిట రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. 1949 నవంబర్ 26 న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించడం ద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు దక్కాయన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి కె.ప్రకాష్ బాబు, అదనపు ఏ.ఆర్ ఎస్పీ బి.రమణయ్య, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర నివేదికతో మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలి

### ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలంలో నేడు జరిగే మండల సర్వసభ్య సమావేశం కు మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రతిఒక్కరూ తప్పకుండా సమగ్ర నివేదికతో సమావేశం కి రావాలి అని వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ అన్నారు.బుధవారం ఉదయం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ వేముల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 27వ తారీకు అనగా నేడు గురువారం ఉదయం 10:30 నిమిషములకు, వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనం నందు జరుగును అని ,కావున మండల సాధారణ సర్వసభ్య సమావేశం కు సభ్యులందరూ హాజరుకావాలని మండలం లోని అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికతో సమావేశం కు రావాలి అని పేర్కొన్నారు. వేముల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం కి జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు మరియు ఎంపీటీసీలు కో ఆప్షన్ సభ్యులు వీలు కలుగజేసుకుని తప్పక హాజరు కావాలన్నారు.ఆయా శాఖల అధికారులు తప్పకుండా సమగ్ర నివేదిక తో సమావేశం కి ,సమయ పాలన పాటించి రావాలన్నారు.మధ్యాహ్నం భోజనం అనంతరం సమావేశం ముగుస్తుంది అని వారు అన్నారు.

# రైతుల గోడు పట్టని కూటమి సర్కార్

(మొదటి పేజీ తరువాయి)



అరటి రైతులు ప్రస్తుతం ధరలు లేక అరటి గెలలు తోటలలోని మాగుతున్నాయని దీనివల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందు కోసమే ఈ ప్రాంతంలో అరటి కోల్డ్ స్టోరేజ్ని గత వైకాపా ప్రభుత్వంలో నిర్మించామని పేర్కొన్నారు. అరటి చెట్ల రైతుల బాధలు తెలియ జేస్తూ.. చంద్రబాబు ప్రభుత్వానికి మంచి బుద్ధి రావాలని దేవుణ్ణి కోరుతున్నామన్నారు.2024 మార్చి లో ప్రారంభోత్సవం చేసిన ఇంటిగ్రేటెడ్ అరటి కోల్డ్ స్టోరేజిని ప్రారంభించమనీ,18 నెలలు అయినా అరటి కోల్డ్ స్టోరేజి పనిచేయడం లేదన్నారు.600 మెట్రిక్ టన్నులు నిలువ చేసే కోల్డ్ స్టోరేజిని ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత కరెంట్ ఛార్జీల పేరుతో కోల్డ్ స్టోరేజ్ ని మూసివేయడం అత్యంత దారుణమన్నారు. వైసీపీ హయంలో వ్యవసాయాన్ని పండుగలా జరిపాం కానీ,కూటమి ప్రభుత్వంలో అంతా తిరోగమనమే అన్నారు.18 నెలల్లో ప్రకృతి కారణంగా 16 సార్లు రైతులు పంటలు నష్టపోయినా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాల్సి ఉన్నా ఇచ్చింది బోడి సున్నా అన్నారు. కనీసం తగ్గించి. అయినా ఇస్తారు అనుకుంటే అది కూడా లేదన్నారు. కరువు, వర్షాల కారణంగా నష్టపోతే.. ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వకుండా ఎగ్గొడుతున్నారన్నారు.ఈ క్రాప్ చేసి, 84 లక్షల మంది రైతులకు. ఉచిత బీమా ఇచ్చి హక్కు కల్పించామని,ఇప్పుడు వాటిని చంద్రబాబు రద్దు చేసి. కేవలం 18 లక్షల మందికే ప్రయోజనం కల్పిస్తున్నారనీ, మిగిలిన రైతుల పరిస్థితి ఏమిటన్నారు.మరోవైపు చంద్రబాబు పుణ్యాన ఎరువులను బ్లాక్ లో కొనే దుస్థితి వచ్చిందన్నారు.పెట్టుబడి ఖర్చులు పెరిగాయనీ ,రైతులకు సహాయంగా 13,500 రైతుకు ఇస్తూ పంట సమయానికి క్రమం తప్పకుండా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు.అన్నదాత సుఖీభవ పేరుతో పీఎం కిసాన్ తో సంబంధం లేకుండా 20 వేలు ఇస్తానని చెప్పి 19 వేలు మాత్రమే చంద్రబాబు నాయుడు ఇచ్చారన్నారు. ఈ కుటుంబంలో ప్రతిదీ దళారుల పాలు చేస్తూ వారితో కుమ్మక్కై రైతులను మోసం చేశారనీ ,ఏ పంటకు గిట్టు బాటు ధర రాని పరిస్థితి.. సీఎం యాప్ పేరుతో బటన్ నొక్కి వైకాపా ప్రభుత్వం రైతు భరోసాలో జమ చేశామన్నారు. జాయింట్ కలెక్టర్ ద్వారా ధాన్యం. కొనుగోలు. చేసేవారు. 7,740 కోట్ల రూపాయలు పంటల కొనుగోలుకు వెచ్చించామన్నారు.ఏ పంటకు గిట్టుబాటు ధర రాకున్నా కల్పించామనీ. అరటి పరిస్థితి దారుణం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పంటలకు గరిష్ట ధర ఇచ్చామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కరోనా సమయంలో అరటి రైతులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం వైకాపానని ఆయన పేర్కొన్నారు. కానీ నేడు టన్ను అరటికాయలు వెయ్యి రూపాయలు కూడా లేదంటే, రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? లేదా? అనుమానాలు కలుగుతున్నాయన్నారు. పంట పొలాల్లోనే ఉత్పత్తులు కుళ్లి పోతున్నా పట్టించుకునేవారు లేరన్నారు. గతంలో హార్టికల్చర్ ఉత్పత్తుల కోసం అనంతపురం నుంచి రైళ్లు నడిపామన్నారు. 3 లక్షలటన్నుల అరటిని ఎగుమతి చేశామనీ, మార్కెట్లో డిమాండ్ క్రియేట్ చేసి ధర వచ్చేలా చేశామన్నారు, అరటి ఉత్పత్తిలో గత రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు కూడా పొందాం..కేంద్ర సంస్థలు గుర్తించి అవార్డులు ఇచ్చాం. వెంటనే పదివేల మంది మాట్లాడానని చెప్పడం దారుణం. అంతా డ్రామా.. సీన్ కట్ ఇంకోటి టాఫిక్ డైవర్షన్ పొగాకు రైతులు ఐనా, ఉల్లి, చీనీ, అరటి రైతులకు గిట్టుబాటు లేదు..దొంగలంతా ఒకటి రైతులను దోచుకుంటున్నారన్నారు. రైతులను పట్టించుకోక పోతే మరో గొప్ప ఉద్యమం చేస్తామన్నారు .ఫీజు రీయింబర్స్ మెంటు ఇవ్వడం లేదు 4900 కోట్లు బకాయి ఉంది..200 కోట్లు వసతి దీవెన బకాయి ఉందనీ విద్యార్థులను కూడా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఈ రాష్ట్రంలో ఎవరు సంతోషంగా ఉన్నారని అడుగుతున్నా..మెడికల్ కాలేజీలను అమ్మేస్తున్నారు.. మద్యం, ఇసుక, క్వార్ట్జ్, అమరావతి భూములు ప్రతి ఒక్కటి అమ్మేస్తున్నారన్నారు. రాష్ట్ర ఖజానాను లూటీ చేస్తున్నారనీ,చంద్రబాబు మేలుకొక పోతే తీవ్రమైన ఉద్యమం చేస్తామని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎస్వి సతీష్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి లతోపాటు రైతులు నల్లపురెడ్డి పల్లె బలరామిరెడ్డి అజ్జు గుట్ట భాస్కర్ రెడ్డి బ్రాహ్మణపల్లి కౌన్సిలర్ మహేశ్వర్ రెడ్డి రామచంద్రారెడ్డి రసూల్ వైకాపా ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రైతులకు ఒరగబెట్టింది లేదు

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లగొట్టారని ఆయన గతాన్ని గుర్తు చేశారు. పరిశ్రమల స్థాపనకు స్థలాలు కేటాయిస్తే జగన్ కడపు మండి, పెట్టుబడిదారులకు భయాన్ని కలిగిస్తున్నారని మండిపడ్డారు. ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేసిన జగన్ పూర్తి చేసి ఉంటే, నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేవని, కనీసం పనులు కూడా చెయ్యలేదన్నారు. రైతులకు మేలు జరిగింది, జరగబోయేది ఈ ప్రభుత్వంలోనే అని, రాయలసీమకు కృష్ణా జలాలు తీసుకువచ్చే అందుకు గాలేరు నగరి సుజల స్రవంతి పనులు జరుగుతున్నాయని చెప్పారు. జగన్ చేసింది ఏమీ లేదని, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి తాను ఏమో చేసినట్లు చెప్పడం, మోసకారి తనానికి జగన్ నిదర్శనం అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని ఘనత ఆయనదే అన్నారు. చంద్రబాబు 75% పోలవరం పూర్తిచేస్తే జగన్ ఒక్క శాతం కూడా పనులు చేశారా అని ఆయన ప్రశ్నించారు. మెడికల్ కాలేజీలపై మాట్లాడుతున్న ఆయన ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. జగన్ మాటలు ఎవ్వరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) మాట్లాడుతూ పులివెందులలో జగన్ రైతుల పక్షాన మాట్లాడడం మోసపూరితమని, మూడో అరటిపంటను ఎన్నుకొని, పరిశీలించి, అరటి రైతులు నష్టపోయారని, రైతులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మాట్లాడడం, ఏదో ఒకటి చూపి ప్రభుత్వంపై బురద జల్లడమే లక్ష్యమన్నారు. ధర స్థిరీకరణ సాధ్యపడుతుందా అని, సాగు ఎక్కువై అధిక దిగుబడి సాధిస్తే, ఏ పంట కైనా ధర పెరుగుతుందా, తగ్గుతుందా అని ప్రశ్నించారు. దిగుబడి ఉంటే దానికి తగ్గట్టుగా ఎగుమతి ఉంటే ఆశించిన ధర కన్నా ఎక్కువ ధర రైతులకు అందుతుందని చెప్పారు. ఉద్యానవన పంటలపై జగన్కు ఏ మాత్రం అవగాహన లేదన్నారు. జగన్ పరిశీలించిన అరటి తోట సాగుకు ఎర్రబల్లి చెరువు నుండి నీరు అందుతుందన్నది జగన్కు తెలియదన్నారు. 20 20 సంవత్సరంలో సాగుచేసిన అరటికీ ధర లేక, సాగు చేసిన రైతులుకాలువల్లో అరటికాయలను వేశారని ఆయన గుర్తు చేశారు. ఐదేళ్ల పాలనలో ప్రజలను, రైతులను మోసం చేసిన జగన్ ఇప్పుడు మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని చెప్పారు. చంద్రబాబు రైతు పక్షపాతి అని ప్రజలకు బాగా తెలుసు అని, జగన్ మాటలను నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

## సంజీవరాయనికి ప్రత్యేక పూజలు

### స్వామివారి సేవలో డి.ఎస్.పి



రాజుపాళెం,మేజర్‌న్యూస్: మహిమాన్వితమైన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామికి బుధవారం ప్రొద్దుటూరు డి.ఎస్.పి పూతి భావన ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు డిఎస్పికి సాదర స్వాగతం పలికారు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సంజీవరాయ స్వామికి నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఆలయ విశిష్టత చరిత్రను అర్చకులు వివరించారు ఆలయం మర్యాదలతో వేద ఆశీర్వాదం చేశారు ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ మాజీ చైర్మన్ సుంకు గారి రామ సుబ్బారెడ్డి ప్రసాద్ రెడ్డి గతంలో ఆలయ జీర్ణోద్ధరణకు గోపాయపల్లె రిటైర్డ్ ఇన్ కమ్ టాక్స్ చీఫ్ కమిషనర్ జి ఆర్ రెడ్డి సహకారం అందించినట్లు డి.ఎస్.పి కి తెలిపారు స్వామివారి విగ్రహాన్ని కదపకుండా శ్రీ సంజీవరాయ స్వామి ఆలయ పునః నిర్మాణపనులు జరుగుతున్నట్లు వివరించారు.

## స్త్రీ భద్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని ఎస్.కె జూనియర్ కళాశాలలో కలసపాడు ఎస్సై తిమోతి ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు,స్త్రీ భద్రత, సాయంత్రం ఈవిటీజింగ్, ట్రాఫిక్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇటీవల సైబర్ నేరగాళ్లు ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారని వాట్సాప్ ద్వారా బెదిరింపులు, ఫోటో మార్ఫింగ్ వంటి బెదిరింపులు వస్తే అధైర్య పడవలసిన అవసరం లేదని ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. వ్యక్తిత్వ వికాసం,నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం . ఈ సమావేశంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రకృతి సాగుతో.. ఆరోగ్య భాగ్యం!

### ప్రకృతి విధానంలో ఉద్యాన సాగుకు ప్రోత్సాహం - రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ఉద్యాన పంటలు సాధారణ పంటలతో పోలిస్తే ఎంతో లాభదాయకమైనవని, తక్కువ మట్టిలో అధిక దిగుబడి సాధించగలవని వ్యవసాయ నిపుణులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు జిల్లా రైతుల్లో అవగాహన పెంచేందుకు చర్యలు తీసు కుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రైతన్నా.. మీకోసం" కార్యక్రమంలో భాగంగా.. బుధవారం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోని మండలాల్లో ఏర్పాటు చేసిన చేసిన రైతు సమావేశాల్లో.. వ్యవసాయం, ప్రకృతి సేద్యం, సహజ సాగు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో.. ప్రకృతి వ్యవసాయం, ఉద్యాన పంటల సాగుపై అవగాహన కల్పించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సహజ పద్ధతుల్లో ఉద్యాన పంటల సాగుబడి అభివృద్ధితో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి సాగుబడి ద్వారా అనేక కార్యక్రమాలను చేపడుతోంది. మరోవైపు నర్సరీల ఏర్పాటు, సబ్సిడీలు, మైక్రో ఇరిగేషన్ పథకాలు, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు సహకారం వంటి చర్యలతో ఉద్యానవన శాఖ రైతులకు అండగా నిలుస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో పండ్లు, పూవులు, కూరగాయలు, పసుపు, ఉల్లిగడ్డలు మసాలాలు వంటి ఉద్యాన పంటలకు ఉన్న భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎగుమతుల అవకాశాలను కూడా అందిస్తుందని వివరించడం జరిగింది.

**సహజ పద్ధతిలో ఉద్యాన పంటల సాగు..**

రాష్ట్ర ప్రభుత్వం సహజ పద్ధతుల్లో ఉద్యాన పంటల సాగుబడి అభివృద్ధితో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి సాగుబడి ద్వారా అనేక కార్యక్రమాలను చేపడుతోంది. మరోవైపు నర్సరీల ఏర్పాటు, సబ్సిడీలు, మైక్రో ఇరిగేషన్ పథకాలు, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు సహకారం వంటి చర్యలతో ఉద్యానవన శాఖ రైతులకు అండగా నిలుస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో పండ్లు, పూవులు, కూరగాయలు, పసుపు, ఉల్లిగడ్డలు మసాలాలు వంటి ఉద్యాన పంటలకు ఉన్న భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎగుమతుల అవకాశాలను కూడా అందిస్తుందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. సీఎన్ఎస్ఎఫ్ డిపిఎం ఎస్.వి. ప్రవీణ్ కుమార్, ఆర్ వైఎస్ఎస్ థీసిస్ లీడర్ సురేష్ బాబు, మాస్టర్ ట్రైనర్లు ప్రతాప్, భాస్కర్ రెడ్డి ఆర్.ఎస్.కె. విఎఎ కిషోర్ నాయక్, విఎల్ ఏ హుసేన్ మహమ్మద్, ఐసీఆర్ పి నరసింహ, ఎఫ్ఎస్ బుజ్జి బాబు, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

**రైతన్నా.. మీ కోసం..!!..**

వ్యవసాయ రంగంలో పెను మార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందని, ఇందులో భాగంగా ఈ నెల 24 నుంచి 29వ తేదీ వరకు ప్రతీ రైతు ఇంటికీ ప్రజా ప్రతినిధులు, అధికారులు వెళ్లి పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై వివరించడం జరుగుతోంది. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు వర్క్



షాపులు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

అన్ని రకాల పంటలకు అనుకూలమైన వాతావరణం కలిగిన వైఎస్ఆర్ కడప జిల్లాలో.. 45, 214 హెక్టార్లలో వివిధ రకాల వ్యవసాయ పంటలు, 58,382 హెక్టార్లలో ఉద్యాన పంటలు, సాగులో ఉండగా.. 25,152 హెక్టార్లలో కూరగాయలు, 8, 717 హెక్టార్లలో స్పైసెస్, 2,404 హెక్టార్లలో పూల తోటలు సాగులో ఉన్నాయి. అందులో 38,355 మంది రైతులు 46,718 ఎకరాల్లో ప్రకృతి సాగు పద్ధతులను అవలంభిస్తూ ఆరోగ్యకరమైన కాలుష్యరహిత దిగుబడులను పొందుతున్నారు.

**అంతర పంటలు సాగు ఇలా...**

తోటల సాగు అంటే కేవలం మామిడి, జీడి, కొబ్బరి మాత్రమే కాకుండా జామ, సీతాఫలం, నిమ్మ, నేరేడు, రేగు, మునగ, గులాబీ, మల్లెపూల సాగు, ఆయుర్వేద, సుగంధ తైల మొక్కల సాగు చేయవచ్చు. ఈ పంటలు తక్కువ నీటితో పెరిగే సామర్థ్యం కలిగి.. బీడు భూములకు ఎంతో అనువుగా ఉంటాయి. పదే పదే నాట్లు వేసుకునే అవసరం లేకుండా చాలా ఏళ్ల వరకు ఆదాయం వస్తుంది. వార్షిక పంటలు వేశాక ఆదాయం రావడానికి రైతుకు సమయం పడుతుంది. దీని నుంచి బయటపడేందుకు కూరగాయలు, బొప్పాయి, అరటితోపాటు పసుపు, అల్లం వంటి అంతర పంటలను పండిస్తే అదనపు ఆదాయం పొందవచ్చు. తోటల సాగు వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. మొక్కల పెంపకం, కోత, నిల్వ, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ వంటి వివిధ దశల్లో ఉపాధి లభిస్తుంది.

**ప్రకృతి సాగుతోనే ఉద్యాన పంటలకు ఆదరణ..**

కాగా ఉద్యాన పంటల సాగుకు అనూహ్యమైన ఆదరణ లభిస్తోంది. పూల తోటలల్లో చేమంతి, గులాబీ, లిల్లీ, మల్లె, కనకాంబరం, బంతిపూల పూలను విస్తృతంగా సాగు చేస్తున్నారు. పండ్ల తోటల పరంగా చుస్తే.. వేలాది ఎకరాల్లో మామిడి, అరటి, చీనీ, బొప్పాయి, సపోటా వంటి పంటలు కూడా విస్తృతంగా సాగుచేస్తున్నారు. అలాగే వేలాది ఎకరాల్లో ఉల్లి, మిర్చి, ధనియాలు, పసుపు మొదలైన మసాలా (స్పైసెస్)పంటలు విస్తృతంగా సాగులో ఉన్నాయి. బహుళ పంటలను సాగులోకి తెచ్చి.. తక్కువ ఖర్చుతోనే.. రసాయనాలు లేని.. సహజ విధానాల్లో సాగు చేయడం వంటి అంశాలపై రైతుల్లో విస్తృత అవగాహన పెంచే కార్యక్రమాలను పెంపొందించడం జరుగుతోంది.

ఆయా పంటల్లో రసాయనాలు లేని సహజసిద్ధమైన జీవ ఉత్ప్రేరకాలైన ఘన, ద్రవ జీవామృతాలు, విత్తనశుద్ధి కోసం బీజాఅమృతం, అలాగే పురుగుల ఉధృతిని తగ్గించడం కోసం.. బ్రహ్మాస్త్రం, నీమాస్త్రం, దశపపర్ని కషాయం, పంట పెరుగుదలకు చేప బెల్లం ద్రావణాలు, కోడిగ్రుడ్డు నిమ్మరసం ద్రావణాలు మొదలైన అమైనో యాసిడ్‌లను పంటల సస్యరక్షణలో వాడుతున్నారు. దీంతో రైతులు అన్ని విధాలా లాభసాటిగా ముందుకు సాగుతున్నారు. వ్యవసాయంలో వ్యయాన్ని తగ్గిస్తూ తలసరి ఆదాయాన్ని అందుకుంటూ.. ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

**రైతులకు సూచనలు - అవగాహన..**

ఉద్యానవన శాఖ అధికారులు స్టాల్ ద్వారా రైతులకు సంబంధిత పంటల సాగు, వ్యాధులు, వాటికి ఉపయోగించే మందులు, సేంద్రీయ ఆవశ్యకతల గురించి వివరణాత్మకంగా తెలియజేశారు. ఉద్యానవన పంటల సాగుతో పాటు, మార్కెట్ డిమాండ్, రకాలు, పెట్టుబడి, లాభం వంటి అంశాలను కూడా చర్చించి పలు సూచనలు, సలహాలు అందిస్తున్నారు. ఉద్యానవన పంటల ద్వారా రైతులకు ఆదాయవృద్ధి సాధ్యమని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో సరైన దిశలో సాగు చేస్తే రైతుల ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని అధికారులు నొక్కి చెబుతున్నారు.

**ఖర్చులేకుండానే.. ఆరోగ్యకరమైన దిగుబడులు పొందుతున్నా...!**

మాకున్న మూడు ఎకరాలు, మా అమ్మగారి రెండు ఎకరాలతో కలిపి మొత్తం ఐదున్నర ఎకరాల్లో.. సహజ పద్ధతిలో పలు రకాల ఉద్యాన, వ్యవసాయ పంటలు సాగు చేస్తున్నాను. వాటికి తోడు అంతర పంటలుగా మొత్తం 15 రకాల కూరగాయాల పంటలను సాగుచేస్తున్నాను. ఎలాంటి అదనపు ఖర్చులు, వ్యవసాయ కూలీలు లేకుండానే సాగుబడి చేస్తున్నాను. అంతా సహజ పద్ధతిలోనే సాగు విధానాన్ని అవలంబిస్తూ ఎలాంటి రసాయనాలు లేకుండా ఆరోగ్యకరమైన పంటల దిగుబడిని అందుకుంటున్నా. ప్రకృతి వ్యవసాయ విభాగంలో ఐసిఆర్ పి గా పని చేస్తూ మా గ్రామంలోని చాలామంది రైతులకి ప్రకృతి వ్యవసాయంపై ప్రోత్సాహాన్ని అందిస్తున్నాను. ఉద్యాన వ్యవసాయ పంటలతో పాటు పంటలు దిగుబడితో పాటు గేదలు, గొర్రెలు, కోళ్ల పెంపకం ద్వారా కుటుంబ ఆదాయంతో పాటు ఆర్థిక పరిపుష్టిని కూడా సొంతం చేసుకుంటున్నాను. నా ఇంటి అవసరాలతో పాటు పండిన దిగుబడిని కొంతమేర మార్కెట్లో కూడా విక్రయిస్తూ ఆదాయాన్ని పొందుతున్నాను. జిల్లా యంత్రాంగం, ప్రభుత్వ సహాయ సహకారాలతో వారు అందిస్తున్న సలహాలు సూచనలు పాటిస్తూ లాభదాయకమైన దిగుబడులను అందుకుంటున్నాను. మా కుటుంబం కూడా ఆర్థికంగా, ఆరోగ్యంగా సంతృప్తికరంగా ఉంది. ముగ్గురు పిల్లలను మంచి చదువులు చదివించుకుంటున్నాను. ఇటీవల ఫారిన్ బృందం కూడా మా గ్రామానికి వచ్చి నా పంటలను పరిశీలించడం జరిగింది. ప్రభుత్వ అధికారులు నాకు అందిస్తున్న సహాయ సహకారానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఏ మాత్రం ఖర్చు లేకుండా ఆరోగ్యకరమైన పంటలను పండిస్తూ లాభాలను గడిస్తున్నందుకు నాకు గర్వంగా ఉంది.

**- మూలీ లక్ష్మీదేవి, మహిళా రైతు,**
**దుగ్గన్నపల్లె గ్రామం, వేముల మండలం.**

## వైస్సార్సీపీ దూదేకుల విభాగం జిల్లా అధ్యక్షులుగా సుంకేసుల బాదుల్లాకు అవకాశం ఇవ్వాలి



**పులివెందుల,మేజర్‌న్యూస్:** పులివెందుల స్థానిక సంఘం కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్నా దూదేకుల పొలిటికల్ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు వైస్సార్సీపీ నాయకులు సరితాల ఫకృద్దీన్ రాష్ట్రంలో దూదేకులకు వైస్సార్సీపీ లో ప్రత్యేకంగా ఒక సెల్ (విభాగం) ఏర్పాటు చేసి గుర్తింపునిచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైస్సార్సీపీ అధ్యక్షులు వైస్ జగన్ మోహన్ రెడ్డికి, ఎంపీ వైస్ అవినాష్ రెడ్డికి, సంఘం తరుపున ధన్యవాదములు కడప జిల్లా వైస్సార్సీపీ దూదేకుల విభాగం అధ్యక్షులు గా కడప సుంకేసుల బాదుల్లాకు ఇవ్వాలని వైస్సార్సీపీ కి పత్రిక ముఖంగా సంఘం విజ్ఞప్తి చేస్తుంది బాదుల్లా గత 20 సం లనుండి దూదేకుల సంఘానికి ఎనలేని సేవ చేశారు అంతేకాకుండ వైస్సార్సీపీకి 8 సం..లనుండి కష్టపడి అన్ని నియోజకవర్గలలో పార్టీ కోసం పని చేస్తున్నాడు. మావారిలో చైతన్యం నింపి వైస్సార్సీపీ వైపు మల్లెవిధంగా పని చేస్తున్నా బాదుల్లాకు కడప జిల్లా వైస్సార్సీపీ దూదేకుల విభాగంగా అధ్యక్షులుగా నియమించాలని వైస్సార్సీపీ జిల్లా పి రవీంద్రనాథ్ రెడ్డి కి ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నాము జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట బాబు గంగులు టైలర్ సంఘం అధ్యక్షుడు బాదుల్లా లింగాల నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్, దూరదృష్టితోనే రాజ్యాంగ నిర్మాణం..!

### -ఘనంగా రాజ్యాంగ దినోత్సవం -అంబేద్కర్ విగ్రహానికి నివాళులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన దువ్వూరులోని తెలుగుగంగ బంగ్లా ఆవరణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక, ఇతర సంఘాలను కలుపుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దిబుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ వై.ఆజయబాబు ముఖ్యఅ తిథులుగా, వక్తలుగా (ఉపన్యాసలుగా) ఏ. వి. రమణయ్య" జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షులు, శ్రీనివాస జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సి దుర్గన్న, ఎస్ఎస్ వి మ్యాజిక్ రాష్ట్ర కన్వీనర్ హరేరామ్, జె వి.వి. సీనియర్ నాయకులు సి.యన్. విద్యాసాగర్ ప్రసంగించారు. వారి ప్రసంగాలలో రాజ్యాంగంలోని పీఠిక గురించి సమానత్వం. స్వేచ్ఛా, సౌభ్రాతృత్వం ,సామాజిక, రాజకీయ న్యాయం, భావం, భావ ప్రకటన, విశ్వాసం వీటి గురించి వక్తలు చెప్పుకుంటూ వస్తూ రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులను అందించడమే కాదు భాధ్యతల్ని కూడా స్పష్టంగా నిర్ధారించిందన్నారు. డాక్టర్ అంబేద్కర్,డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ వంటి మహానుభావుల త్యాగం దూరదృష్టి వల్లే సమాన అవకాశాల సమాజం దిశగా మన ప్రస్థానం ప్రారంభం. అయ్యింది. డాక్టర్ అంబేత్కర్ రాజ్యాంగ సభలో ప్రస్థావించిన "రాజ్యాంగం ఎంత మంచిది అయిన దానిని అమలు పరిచే న్యాయకత్వం రాజకీయపార్టీలు సరియైనవి కాకపోతే ఈ రాజ్యాంగంలోని హక్కులను రాజ్యాంగ ఫలాలను సమానంగా ప్రజలు పొందలేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యకార్యకర్తలు యన్. వెంకట సుబ్బయ్య. ఏ.ఓబులేసు, యం. ఓబులేసు, టి. ఇశ్రాయేలు, సి. రాజా, సుబ్బరాయుడు,వినోద్, స్టూడెంట్స్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు..!



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పురపాలక కార్యాలయం నందు బుధవారం మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి సంవత్సరం నవంబర్ 26న జరుపుకునే రాజ్యాంగ దినోత్సవాన్ని బద్వేల్ పురపాలక సంఘం నందు ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువల గురించి మాట్లాడి మున్సిపాలిటీ అధికారులు సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్ లో మరియు మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామిని దర్శించిన ఎమ్మెల్యే మాధవి



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** నగరంలోని కలెక్టర్ బంగ్లా సమీపంలో వెలసిన సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానంలో బుధవారం నిర్వహించిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహెూత్సవంలో కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి లు పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి నిలువెత్తు విగ్రహానికి పూల మాల వేసి, స్వామివారి కృపా కటాక్షంతో ప్రజలందరికీ శాంతి, సౌఖ్యం, ఆరోగ్యం కలగాలని వారు వేడుకున్నారు. పూజ అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అర్చకులు అందించి, శరగోపంతో దీవించారు.

## కార్మిక సంఘాల కన్నెర్ర

### ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేస్తే ఉద్యమిస్తాం




**కడప సిటీ మేజర్‌న్యూస్ :** వామపక్ష కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం కడప సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న అనేక ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి సిఐటియు జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులరెడ్డి వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్ రెడ్డి రైతు సంఘం జిల్లా కార్యదర్శులు దస్తగిరి రెడ్డి ఎం వి సుబ్బారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిలు అన్వేష్ ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి.బాదుల్లా మండిపడ్డారు. కార్పొరేట్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తూ ప్రభుత్వ రంగాలను నాశనం చేస్తోందని అన్నారు దేశంలో ప్రభుత్వ రంగంలో నవరత్నాలుగా పేరొందిన రైల్వేలు, ఎల్ఐసీ, విమానయానం, బీఎస్ఎన్ఎల్, తదితర ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడమే దేశభక్తి అవుతుందా? అని ప్రశ్నించారు. దేశంలో వ్యవసాయరంగంపై ఆధారపడిన 70 కోట్ల జనాభాపై వ్యవసాయ చట్టాల ద్వారా దాడి చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను కేంద్రం నాలుగు లేబర్ కోడ్ బిల్లులుగా మార్చి 40 కోట్ల కార్మిక కుటుంబాలను రోడ్డపాలు చేస్తోందని దుయ్యబట్టారు. మోడీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల 26న దేశ వ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు పెట్టాలని చూస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో వామపక్ష కార్మిక సంఘాల నాయకులు చంద్రశేఖర్ వెంకట శివ రామ్మోహన్ చంద్రారెడ్డి వెంకటసుబ్బయ్య రైతు సంఘం నాయకులు మనోహర్ రెడ్డి తోపాటు ఆటో హమాలీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 32వ డివిజన్ లో మన కడప స్వచ్ఛ కడప



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** నగరంలోని 32వ డివిజన్లో మన కడప–స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులతో కలిసి బుధవారం నిర్వహించారు. శుభ్రత, డ్రైనేజీ, చెత్త నిర్వహణ, వీధి దీపాల పరిస్థితి, పౌర సౌకర్యాలపై అధికారులు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి, స్థానికుల నుండి సమస్యలను తెలుసుకుని దక్షిణ పరిష్కారం కోసం అధికారులకు సూచనలు ఇచ్చారు. అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు మన కడప స్వచ్ఛ కడప కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతకుంట రత్నమ్మకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అనకాపల్లి ఎంపీ రమేష్ నాయుడు తల్లి చింతకుంట రత్నమ్మ మరణ వార్త తెలుసుకొని వారి స్వగ్రామం పొట్లదుర్తి గ్రామం వారి నివాసానికి వెళ్ళి రత్నమ్మ పార్థీవదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఎంపీ రమేష్ నాయుడుకి తమ ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి, ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి, పొలిమేర నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలి

### ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక టిబి రోడ్డులోని జార్జి కార్పొరేషన్ క్లబ్ నందు నూతన జిమ్ సెంటర్ ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వం కోసం వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పిపి మార్తల సుధాకర్ రెడ్డి, డాక్టర్ స్వరూప్ కుమార్ రెడ్డి, రామసుబ్బారెడ్డి,బద్వేలు రవీంద్రనాథ్ రెడ్డి, పాణ్యం నాగముని రెడ్డి, రిటైర్డ్ ఎస్సై ఆంజనేయులు, సుబ్బారెడ్డి, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేసిన బిటెక్ రవి, మారెడ్డి లతా రెడ్డి





**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ పందు చెక్కులను పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పులివెందుల జడ్పిటిసి లతారెడ్డి ? పేద ప్రజల వైద్య మరియు అత్యవసర అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఈరోజు పులివెందుల టీడీపీ కార్యాలయంలో మరియు సింహాద్రిపురంలోని బిటెక్ రవి గారి స్వగృహంలో లబ్ధిదారులకు ? 27,38,236 (ఇరవై ఏడు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల ముప్పై ఆరు రూపాయలు). సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి ,పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి గారు లబ్ధిదారులకు అందచేయడం జరిగింది.?ఈ సందర్భంగా, బి.టెక్ రవి మరియు జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ పరంగా పేద ప్రజలకు అండగా ఉండటంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కీలక పాత్ర పోషిస్తోందని వారు పేర్కొన్నారు.

## హనుమనగుత్తిలో రైతన్న మీకోసం : కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని హనుమన గుత్తి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అనుబంధ శాఖలు సచివాలయ సిబ్బంది లతో కలిసి నేరుగా రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం సూచించిన పంచ సూత్రాలు నీటి భద్రత ,డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రికల్చర్ టెక్నాలజీ ,ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుంచి మద్దతు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు ఏదైనా వ్యవసాయ పరికరాలు, డ్రిప్ స్ప్రింకర్లు కావాలంటే వ్యవసాయ సహాయకుల వద్ద పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రస్తుతం సాగులో ఉన్న శనగ పంట పొలాలను పరిశీలించారు. శనగ పంటలో శనగ పుచ్చు పురుగు, పొగాకు లద్దె పురుగు, రబ్బరు పురుగు ల ఉధృతికి అనుకూలంగా ఉన్నాయని రైతులు వేప



నూనె ఒక లీటరు నీటికి 5 మిల్లీ లీటరు చొప్పున కలిపి పిచికారి చేయడం వలన తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా నివారించవచ్చని తద్వారా పురుగుల ఉధృతిని తగ్గించడమే కాకుండా పర్యావరణాన్ని కలుషితం కాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సుజనకుమారి, సాంకేతిక వ్యవసాయ అధికారి నాగభూషణ్ లతోపాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## లింగ వివక్షతకు వ్యతిరేకంగా ర్యాలీ

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన పెండ్లిమర్రి లో బుధవారం నాడు లింగ వివక్షతకు వ్యతిరేకంగా మండల సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు... ర్యాలీ అనంతరం జరిగిన కార్యక్రమంలో మండల సమాఖ్య లీడర్లు, ఈసీ సభ్యులు, వివో ఏలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు... కార్యక్రమంలో పాల్గొన్న పెండ్లిమర్రి సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సైబర్ నేరాలు చేసే వారి బారిన పడకుండా స్వయం సహాయక సభ్యులు జాగ్రత్తగా ఉండాలని ఫోన్ ద్వారా ఎవరికి ఓ.టి.పి. చెప్పకుండా ఉండాలని కోరారు. అలాగే మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే నేరం అవుతుందని అలాంటి సంఘటన లు ఏవైనా జరిగితే తమ దృష్టికి తీసుకు వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే మహిళలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ, పోలీసు రక్షణ కోసం 10 98, అత్యవసరం కొరకు 112 కు ఫోన్ చేయాలని, మండలంలో ఎక్కడైనా




బాల్యవివాహాలు జరపటానికి ప్రయత్నిస్తే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. .ఈ కార్యక్రమం లో వెలుగు ఏ.పీ.ఎం బాలస్వామి లీగల్ కంప్లైంట్స్ కోఆర్డినేటర్ గంగరాజు,మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వర్ణలత కోశాధికారి లక్ష్మీ కేశవ, CC లు లక్ష్మీదేవి, గంగిరెడ్డి, గోపాల్ ,నాగభూషణం, రామ నాగయ్య , అకౌంటెంట్ తులసి, voa లు స్వయం సహాయక సంఘం సభ్యులు పాల్గొన్నారు..

## 50% రాయితీతో అరటి గెలలకు ఫ్రూడ్స్ కవర్లు



**తొండూరు మేజర్‌న్యూస్ :** వై.ఎస్.ఆర్. కడప జిల్లాలో ఆస్తి గల రైతులు ఎవరైనా అరటి గెలలకు కవర్లు ఉద్యాన శాఖలో 50% రాయితీతో అందిస్తుందని ఉద్యానాధికారి మల్లేశ్వర రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ.. రైతుకు ఒక హెక్టార్‌కు 25500/- చొప్పున గరిష్టంగా ఒక రైతుకు 2 హెక్టార్ల వరకూ ప్రభుత్వం సబ్సిడీ కార్యక్రమాలు అందిస్తోంది. కవర్లు వినియోగం వల్ల దోమ, రసం పీల్చే పురుగుల ఉధృతి తగ్గుతుందన్నారు. అరటి గెలలు నాణ్యత వల్ల ఎగుమతులకు తగినట్లు ఉంటుందన్నారు. రైతులకు అప్పుల భారం తగ్గుతుందన్నారు. దీంతో మెరుగైన దిగుబడులు పొందవచ్చు. ఆసక్తి ఉన్న రైతులు 7995086976 సంప్రదించగలరు.

## సీఎం రమేష్ మాతృమూర్తికి బిటెక్ రవి నివాళులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు సీఎం రమేష్ నాయుడు మాతృమూర్తి శ్రీమతి రత్నమ్మ మంగళవారం సాయంత్రం ఎర్రగుంట్ల మండలంలోని పొట్ల దుర్తి గ్రామంలో ఆమె నివాసంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అలియాస్ బీటెక్ రవి బుధవారం పొట్ల దుర్తి గ్రామానికి చేరుకుని ఆమె పార్థివ దేహానికి బిటెక్ రవి పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. సీఎం రమేష్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ బాధాకర సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని, దివంగత ఆత్మకు శాంతి కలగాలని ఆయన ప్రార్థించారు.

## డాక్టర్ జ్యోతి భవన నిర్మాణానికి 10 వేలు విరాళం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణం జగనన్న కాలనీ వెళ్లే 100 అడుగుల మార్గంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయం కోసం పట్టణం లోని ప్రముఖ జ్యోతి వైద్యాశాల వైద్యులు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జ్యోతి, డాక్టర్ రణధీర్ రెడ్డి ల చేతులమీదుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి బుధవారం వారి ఆసుపత్రి యందు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి వెల కట్టలేనివి అని సంస్థ సేవలు మరింత విస్తృతం కొరకు భవన సముదాయం పులివెందుల ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనకరం కావున భవన నిర్మాణం కొరకు మా వంతు బాధ్యత గా ఈ విరాళం అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భవన నిర్మాణం కొరకు పుట్టినరోజు, పెళ్లి, పెళ్లిరోజు లాంటి శుభ కార్యాలు, జ్ఞాపకార్థాలు, ఆత్మీయ కలయిక లాంటి సందర్భాలు ఏవైనా విరాళాలు అందజేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్త అవసరం



**తొండూరు మేజర్‌న్యూస్ :** దేశంలో రోజురోజుకూ చలితీవ్రత పెరుగుతోందని సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అరిఫుల్లా అన్నార్ను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా పగటి పూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉదయం 8 గంటల వరకు పొగమంచు ఉంటుంది. చలికాలంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న వ్యాధులు బారిన పడతారు. వృద్ధులు,చిన్నారులు,గర్భిణులు,బాలింతలు చలికాలంలో అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. కాబట్టి వీలైనంత వరకు వీరు బయట తిరగకపోవడం మంచిది. మీకు ఏ చిన్న ఇబ్బంది ఉన్నా వెంటనే వైద్యుడిని సంప్రదించండి. నిర్లక్ష్యం చేస్తే మీ ప్రాణాలకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడుతుంది టైఫాయిడ్,డెంగీ,చికెన్‌గున్యా,మలేరియా తదితర వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై జిల్లా ఆరోగ్యాధికారి పర్యవేక్షణ

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు గారు ఈ రోజు భగత్ సింగ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మామిళ్ళపల్లి%-%1 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఉపకేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా అక్కడ నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల శిబిరం పనితీరును సమగ్రంగా పరిశీలించారు. టీకాల కోసం అవసరమైన ఐస్ ప్యాక్స్ సక్రమంగా కండిషన్‌లో ఉన్నాయా, టీకా నిల్వ పరిస్థితులు ఎలా ఉన్నాయా, వివిధ రకాల వ్యాధి నిరోధక టీకాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయా, రోజువారీ లబ్ధిదారుల సంఖ్య వంటి అంశాలపై ఆయన ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించారు. టీకాలు ఆలస్యంగా చేరకుండా, నిల్వ సదుపాయాల్లో లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రజల్లో టీకాలపై మరింత అవగాహన, నమ్మకం పెంపొందించే దిశగా ఆరోగ్య సిబ్బంది కృషి చేయాల్సిన అవసరాన్ని డాక్టర్ నాగరాజు ప్రస్తావించారు. తల్లి%-%శిశు ఆరోగ్య సంరక్షణలో టీకాల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రజలకు సమగ్రమైన సమాచారం అందించాలని ఆయన ఆదేశించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరు, సిబ్బంది బాధ్యతల నిర్వహణ , రాబోయే ఆరోగ్య కార్యక్రమాల రూపకల్పనపై డాక్టర్ నాగరాజు సూచనలు, మార్గనిర్దేశం చేశారు. ఉత్తమ ఆరోగ్య సేవలను ప్రజలకు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సిబ్బందిని కోరారు. తరువాత ఆయన చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాఘవేంద్ర, సమాజ ఆరోగ్య అధికారి మునిరెడ్డి తో కలిసి చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో నిర్మాణంలో ఉన్న భగత్ సింగ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, అవసరమైన మౌలిక వసతులు, భవిష్యత్తులో అందించాల్సిన వైద్య సేవలపై వారు సమీక్ష చేపట్టారు. ఈ పరిశీలన కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య పర్యవేక్షకుడు జనార్దన్, జిల్లా కార్యాలయ ఆరోగ్య పర్యవేక్షకుడు రాఘవేంద్ర, అక్కాయపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య పర్యవేక్షకుడు మహబూబ్ బాషా మరియు భగత్ సింగ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సహాయకుడు నాగరాజు పాల్గొన్నారు.



## రౌండ్ టేబుల్ సమావేశానికి ఏంపి అవినాష్ రెడ్డికి ఆర్ఎస్ఎఫ్ ఆహ్వానం

### ఈ నెల 30న కడప ప్రెస్ క్లబ్ లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం - ఆర్ఎఫ్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** రాయలసీమ అభివృద్ధి కోసం జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి కడప ఎంపి అవినాష్ రెడ్డిని ఆహ్వానించినట్లు ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ అన్నారు. బుధవారం పులివెందుల లోని ఆయన కార్యాలయం లో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం దశబ్దాకాలంగా నిర్మాణ దశలో ఆగిపోయిందని దాని నిర్మాణనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తెచ్చేందుకు, సాధించుకొనేదుకు ఈ సమావేశామని, నిర్మాణం పూర్తతే చదువుకున్న విద్యార్థులు బెంగళూరు చెన్నై హైదరాబాద్ కు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. అదేవిధంగా వైద్య విద్య ను ప్రయివేట్ పరం చేస్తూ పిపిపి విధానం తెచ్చారాని, దీని ద్వారా వైద్య విద్య ఖరీదై పేద, మధ్య తరగతి విద్యార్థులు చదవలేరని అన్నారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఈ కళాశాలల్లో వైద్య విద్య చదవ్వాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా పేద మధ్యతరగతి ప్రజలు ఇక్కడ వైద్యం కొనుక్కోవాల్సిన పరిస్థితి అన్నారు. కడప నుండి బెంగళూరు కు రైల్వే లైన్ నిర్మాణం పై మాట్లాడగ, కర్ణాటక రాష్ట్రం లో భూసేకరణ లో పూర్తి నిర్లక్ష్యం వలన రైల్వే లైన్ ను కడప పులివెందుల పుట్టపర్తి రూట్ లోను, ముద్దనూరు, పులివెందుల, ముదిగుబ్బ పుట్టపర్తి రూట్లో బెంగళూరు కు ప్రతిపాదించారని చెప్పారు.

## కస్తూర్బాగాంధీ గురుకుల విద్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జమ్మలమడుగు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి నూర్జహన్ కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలను స్కూల్‌ని సందర్శించి, విద్యార్థులకు భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను వివరించడం అభినందనీయం. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం పిల్లల భవిష్యత్తుకు మూలస్తంభం అని, అది సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలను నేర్పుతుందని ఆమె వివరించి ఉంటారు. వ్యాస రచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం ద్వారా, ఆమె విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వికసింపజేసేందుకు ప్రేరణ అందించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో రాజ్యాంగ విలువలను పెంపొందించడంలో, వారిలో దేశభక్తిని పెంచడంలో సహాయపడి ఉంటుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మల్లేశ్వరి పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు టీచర్లు పాల్గొన్నారు



## స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధం



**పులివెందుల మేజర్‌న్యూస్** పులివెందులలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పులివెందుల నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో నాయకులతో కలిసి తిరుగుతున్నామని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మూలం ధృవకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం అయినా విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు వెళ్లడమే తమ లక్ష్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో పర్యటించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి పార్టీ కార్యకలాపాలు కొనసాగించడం జరుగుతుందన్నారు. కొంతమంది వ్యక్తులు లేనిపోని అపోహలు కల్పించడం జరుగుతుందన్నారు. అలాంటి వాటిని కాంగ్రెస్ పార్టీ లెక్కచేయదు అన్నారు. అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నామన్నారు.

## రాజ్యాంగం పై అవగాహన ఉండాలి



**పులివెందుల మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నేడు పులివెందుల పట్టణం లోని లయోలా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఫాదర్ జోజి రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ వన చిన్నప్ప ఆదేశాల మేరకు యన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్లు కళ్యాణి రెడ్డి వెళవలి సుధీర్, యన్.సి.సి సి.టి. ఓ సమూయేలు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల అవగాహన ఉండాలని, రాజ్యాంగాన్ని తప్పక పాటించాలని, ప్రతిజ్ఞ చేయించారు. మరియు వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వన చిన్నప్ప మాట్లాడుతూ ప్రవేశిక, రాజ్యాంగ గొప్పతనం, కొన్ని చట్టాల పై, రాజ్యాంగ బాధ్యతల పై పలు విషయాలు వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలి

### అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ సీఎం జగన్



**పులివెందుల, మేజర్‌న్యూస్:** భారత దేశ పౌరులందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని, మాజీ సీఎం వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రాజ్యాంగం దినోత్సవ సందర్భంగా పులివెందులలోని బాకరపురంలోని తన నివాసంలో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూస్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయానికి మూలాధారమైన భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ వారసత్వం, స్ఫూర్తిని కొనసాగిస్తూ, విలువలను కాపాడుతూ సమ్మిళిత, సుసంపన్నమైన ప్రగతిశీల భారతావని నిర్మాణం కోసం, భిన్నత్వంలో ఏకత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజాస్వామిక స్ఫూర్తితో మనమంతా ముందుకు నడుద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైయస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప పులివెందుల వైఎస్ఆర్సిపిపట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ కోళ్ల భాస్కర్ లతోపాటు పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నాగిరెడ్డి పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్, నాగిరెడ్డి పల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు గంధం మోహన్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, భారత రాజ్యాంగ దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు విపులంగా వివరించారు.ఈ సందర్భంగా సీనియర్ ఇన్స్పెక్టర్ బి.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రచనలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సారధ్యంలో ఏడుగురు సభ్యులు భాగస్వామ్యం చేసి రాజ్యాంగాన్ని రూపొందించారని, అది 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని తెలిపారు. రాజ్యాంగం పట్ల ప్రతి భారత పౌరుడు గౌరవం చూపాలని ఆయన సూచించారు.సంఘ కార్యదర్శి పి. రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించే గొప్ప పత్రం అని, అధికారం%-%బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించగా, విజేతలకు సబ్ డివిషనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ కే. నాగరత్నమ్మ బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో సంఘ క్లర్క్ జి. రమేష్ రెడ్డి, జి. వెంకటసుబ్బా రెడ్డి, కే. శివకుమార్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం చేయడమే ప్రధాన బాధ్యత



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన బిటెక్ రవి పులివెందుల టీడీపీ కార్యాలయంలో బుధవారం బిటెక్ రవి ప్రజాదర్బార్ నిర్వహించారు నియోజకవర్గం నుంచి వచ్చిన ప్రజల వినతులు, అభ్యర్థనలు స్వయంగా విని, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను బిటెక్ రవి ఆదేశించారు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం చేయడం తన ప్రధాన బాధ్యత అని బిటెక్ రవి అన్నారు

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో బుధవారం రాజ్యాంగం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ నవంబర్ 26 1949 భారత రాజ్యాంగ సభ ద్వారా రాజ్యాంగం ఆమోదించబడిందని తెలిపారు. ఈ రాజ్యాంగం అతి పెద్ద పొడవైన లిఖిత రాజ్యాంగంగా ప్రసిద్ధి చెందినదన్నారు. కాబట్టి భారత రాజ్యాంగ దినోత్సవంగా దేశ ప్రజలు తెలుసుకోవాలన్నారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ ఆమోదించిందని, అయితే అమలులోకి రావడం మాత్రం 1950 జనవరి 26న జరిగిందన్నారు. దానిని రిపబ్లిక్ డే (గణతంత్ర దినోత్సవం) అంటారని, కాని ఆమోదించిన రోజు నవంబర్ 26న భారత ప్రభుత్వం 2015 నుంచి రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటించిందని వివరించారు. అయితే ఆరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో కీలక ప్రసంగాలు చేశారని, భారత ప్రజలు సామాజిక ఆర్థిక రాజకీయ ప్రజాస్వామ్యం పొందాలన్నారు. హక్కుల కంటే బాధ్యతలు కూడా ముఖ్యమే అన్నారు. ప్రజాస్వామ్యం కేవలం ఓటు వేయడమే కాదు అది జీవన విధానం అన్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్టోర్ ఎస్ ఎస్ జి బాలయ్య, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుబ్బమ్మ ,వై.ఆర్.కే రెడ్డి, ఎంపీ రావు, నాగన్న, రాంబాబు, శేఖర్, రాజు, రమణ, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్ ఇంజనీరింగ్ లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 26 న భారతదేశంలో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటారని వై. ఎస్. ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ ఆచార్య జయచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించి మరియు ఇది 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని గతంలో రాజ్యాంగ దినోత్సవాన్ని న్యాయ దినోత్సవంగా జరుపుకునే వారని మరియు ఈ రోజును సంవిధాన్ దివాస్ అని కూడా పిలుస్తారని, 2025 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 76వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నామని కాలేజీ ప్రిన్సిపల్ ఈ సందర్భంగా విద్యార్థులతో తెలిపారు. అలాగే విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అన్ని విదేశాలలోనూ భారతీయ పాఠశాలలను నవంబర్ 26 వ తేదీన రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకోవాలని ఆదేశించిందని, రాజ్యాంగాన్ని ఆ దేశ స్థానిక భాషల్లోకి అనువదించి వివిధ అకాడమీలో గ్రంథాలయాల్లో మొదలైన వాటికి పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ రోజున అన్ని పాఠశాలలోనూ, కళాశాలలోనూ విద్యార్థులందరూ రాజ్యాంగ ప్రవేశికను చదువుతారన్నారు. ప్రతి కాలేజీలలో రాజ్యాంగంలోని ముఖ్యమైన లక్షణాలపై ఉపన్యాసాలు ఇస్తారని, అలాగే డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించడానికి నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం గా పాటించడం



ప్రారంభించారని వివరించారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీలో ఆయన ఒక ముఖ్యమైన సభ్యుడని, రాజ్యాంగ రూపకల్పనకు సంబంధించిన వివిధ పనులను నిర్వహించడానికి భారత రాజ్యాంగ సభ మొత్తం 13 కమిటీలను నియమించిందన్నారు. అందులో 8 ప్రధాన కమిటీలు ఉండగా మిగిలినవి మరియు వాటి అధిపతుల నిర్వహణ పేర్కొనబడినదన్నారు. అలాగే ఫ్యాకల్టీ ఆఫ్ డీన్ ఆచార్య సి నాగరాజు మాట్లాడుతూ రాజ్యాంగం తయారు చేసుకోవడానికి ప్రాధాన్యత ప్రాథమిక హక్కులు ప్రాథమిక బాధ్యతలను తెలియజేస్తూ అవి ఏ విధంగా వ్యక్తిగతంగాను మరియు దేశానికి ఏ విధంగా అభివృద్ధిలో తోడ్పాటును అందిస్తాయో తెలిపారు. చివరగా ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులతో మరియు కాలేజీ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

## వెటర్నరీ కాలేజీలో ఘనంగా సంవిధాన దినోత్సవం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం పంచాయతీలోని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం సంవిధాన దినోత్సవం కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం విద్యాశాఖ మరియు ఉన్నత విద్యా విభాగం ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సంవిధానంపై అవగాహన పెంపొందించడం, వారిని చైతన్యపరచడం,మరియు రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టేలా ప్రేరేపించడం లక్ష్యంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ డి.ఇందిరా కార్యక్రమానికి నేతృత్వం వహిస్తూ, భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యాన్ని బలపరచడంలో, హక్కులను రక్షించడంలో, న్యాయం, సమానత్వం అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. విద్యార్థులు స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని సూచించారు. ఇతర ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు, అధ్యాపకులు డాక్టర్ జీవన, డాక్టర్ గాయత్రి, బోధనా సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమం లో పీఠిక, వాచనం, సంవిధాన దిన ప్రతిజ్ఞ, మరియు మూలభూత కర్తవ్యాల ప్రాధాన్యతపై చర్చలు నిర్వహించారు. రాజ్యాంగ అవగాహన ద్వారా దేశ నిర్మాణంలో యువత పాత్రను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రాజ్యాంగ విలువల ప్రాధాన్యతపై ప్రభావవంతమైన సందేశం చేరి, బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రేరేపించబడ్డారు.



## మాజీ సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ కార్యకర్త ముల్లా బిలాల్



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండలం కు చెందిన వైయస్సార్ కార్యకర్త జిల్లా సోషల్ మీడియా కార్య నిర్వాహకుడు ముల్లా బిలాల్ పులివెందుల పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డిని కలిసి కూటమి ప్రభుత్వం తనపై పెట్టిన అక్రమ కేసు గురించి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన ప్రతి కార్యకర్తకు నాయకునికి ప్రజలకు మేము అండగా ఉంటామని వైయస్ జగన్, అవినాష్ రెడ్డి అన్నారు.

## మదర్ తెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీవెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 7వ తరగతి నుండి 10తరగతి వరకు చదువుతున్న బాలికలకు మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎడ్యుకేషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ చిత్తా ప్రజ్వలా రెడ్డి, కశంలక్ష్మి హెల్త్ ఎడ్యుకేషనల్ అవగాహన సదస్సు ఏర్పాటుచేసి బాలికలకు ఉచితంగా మెంస్ట్రుపీడియా కామిక్స్ బుక్స్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాలికల శారీరిక పరిశుభ్రత పాటిస్తూ పౌష్టికమైన ఆహారం తీసుకోవాలన్నారు. పాఠశాల యాజమాన్యం పాండురంగారెడ్డి ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. మురళి, నవీన్, సాగర్ పాల్గొన్నారు.

# అధైర్యపడవద్దు మీ కుటుంబానికి అండగా ఉంటా



**లింగాల మేజర్‌న్యూస్:** మీరు అధైర్య పడవద్దని మీ కుటుంబానికి నేను అండగా ఉంటానని మాజీ సీఎం, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహేష్ కుటుంబ సభ్యులకు అభయమిచ్చారు. లింగాల మాజీ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మహేశ్వర్ రెడ్డి కుటుంబాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల పట్టణంలోని మహేశ్వర్ రెడ్డి నివాసాన్ని చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మహేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మహేష్ రెడ్డి సతీమణి నాగేశ్వరమ్మ ను ఆయన ఓదార్చారు. మీ కుటుంబ సభ్యులు ఎవరు అధైర్యపడవద్దని మీ కుటుంబానికి నేను అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ వైకాపా ఇన్చార్జి దుష్యంత్ రెడ్డి, అంబకపల్లి బాబు, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లతోపాటు లింగాల మండల వైకాపా ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో నవంబర్ 26 న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కొర్రపాడు రోడ్డులోని ఎస్.కె.ఎస్.సి డిగ్రీ కాలేజీలో బుధవారం భారత రాజ్యాంగ పరిరక్షణ - మన బాధ్యత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇన్చార్జి అయూబ్ ఖాన్, సీనియర్ న్యాయవాది దాదా హయాత్, విరసం మహిళ నాయకురాలు వరలక్ష్మి, పాల్గొన్నారు. సభ రాజ్యాంగ పీఠిక పఠనం తో పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ భాష ప్రారంభించారు. అనంతరం ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ఎంపీజే ను పరిచయం చేస్తూ రాజ్యాంగం యొక్క ముఖ్య ఉద్దేశాలను విద్యార్థుల కు వివరించారు. జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర వహించినటువంటి మేధావుల పేర్లతో సహా రాజ్యాంగ నిర్మాణానికి పట్టిన కాలం రాజ్యాంగానికి రచించడానికి ఎన్ని దేశాలకు వెళ్ళవలసి వచ్చిందనే అంశాలను క్లుప్తంగా వివరించారు. న్యాయవాది దాదా హయాత్ ప్రాథమిక విధుల గురించి మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు పిల్లలను కార్మికులుగా పెట్టుకోకూడదని, వారికి విద్య అందించవలెనని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం మాట్లాడుతూ రాజ్యాంగం లోని ఆరు ప్రాథమిక హక్కుల గురించి తెలియజేస్తూ 1) సమానత్వపు హక్కు 2) స్వేచ్ఛ స్వాతంత్ర్యపు హక్కు 3) దోపిడిని నివారించే హక్కు 4) మత స్వాతంత్ర్యపు హక్కు 5) విద్యా సాంస్కృతిక హక్కు 6) రాజ్యాంగ పరిరక్షణ హక్కులు గురించి వివరించారు, విరసం నాయకురాలు వరలక్ష్మి న్యాయ వ్యవస్థ గురించి మాట్లాడుతూ ప్రభుత్వాలు చట్టసభలలో ఏ విధంగా ఉండాలని, న్యాయమూర్తులు, రాష్ట్రపతి, గవర్నర్, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, రాజ్యాంగానికి లోబడి ఏ విధంగా ఉండాలో వివరించారు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని తుంగలతొక్కుతున్నారు, కావున రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత భారతదేశ పౌరులందరి పై ఉంది. ప్రజలందరికీ సరైన న్యాయం దొరకాలి మరియు ఏదైతే హక్కులు ఉన్నాయో ప్రజలకు ఆ హక్కులు వారికి సమానంగా దొరకాలి



అగ్రవర్ణాలకు ఒక నాయ్యం సామాన్యులకు ఒక నాయ్యం దొరుకుతుంది అలా కాక ఎప్పుడైతే దేశంలో పౌరులందరికీ సమానంగా న్యాయం దొరికినప్పుడే ప్రజలు సుఖ సంతోషాలతో ఉండగలరు అన్నారు, ఎంపీజే జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర వహించినటువంటి మేధావుల గురించి,అప్పటి సభల గురించి వివరించారు. కాలేజ్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పాఠ్యపుస్తకంలో చేర్పిస్తే విద్యార్థి దశ నుంచే రాజ్యాంగం పై అవగాహన పెంచుకొనేందుకు విద్యార్థులకు దోహత పడతాయని సందర్భానుసారం రాజ్యాంగం లో సవరణలు కూడా జరుగుతూ ఉండాలి అని అన్నారు. చివర్లో కాలేజీ లెక్చరర్ సభలో అందరితోనూ రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు ముక్తార్, ఫర్హాన్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతికే రైతన్న మీకోసం కార్యక్రమం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రైతుల అభ్యున్నతకే రైతన్న మీకోసం కార్యక్రమం ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని సంజీవరెడ్డి పల్లె గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మరియు వాటి అనుబంధ శాఖల యొక్క స్కీములను మరియు రైతన్న మీకోసం కార్యక్రమం యొక్క ముఖ్య సూత్రాలైన నీటి భద్రత దిగబడి ఆధారిత పంటలను గూర్చి మరియు వ్యవసాయ రంగంలోని టెక్నాలజీలను ఏ విధంగా రైతుకు ఉపయోగపడతాయో తెలియజేయడమైనది. అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ డబ్బులు ఎవరికైతే జమ కాలేదో ఆ రైతుల వివరాలను సేకరించినారు . ఉద్యాన పంటలను ఆసక్తిగల రైతులు పండించుటకు ఉద్యానవన శాఖ వివిధ స్కీములను గూర్చి వివరించినారు. రసాయనిక ఎరువులు మరియు పురుగు మందుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని అమరనాథరెడ్డి తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకురాలు గురులక్ష్మి రైతులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి నివారణపై విద్యార్థులకు అవగాహన



**వేంపల్లె మేజర్‌న్యూస్:** హెచ్ఐవి ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర వెల్లడించారు. బుధవారం కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హాజరై మాట్లాడారు. హెచ్ఐవి ఎలా వ్యాపించి ఎయిడ్స్ గా మారుతుందో వివరించారు. అలాగే హెచ్ఐవి రాకుండా ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు, సోకినంతరం చేపట్టాల్సిన వాటిపై ఏఎన్ఎం దేవి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డా.సుధాకర్, అధ్యాపకులు డా.ఓబుల్ రెడ్డి, రామకృష్ణ, షఫివుద్దీన్, కళాశాల పీడీ తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం దేశానికి ఒక పవిత్ర గ్రంథం



**వై. వి. యు.... పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** అన్ని సమస్యలకు పరిష్కారం చూపే రాజ్యాంగం దేశానికి ఒక పవిత్ర గ్రంథం అని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు.యోగి వేమన విశ్వవిద్యాలయంలో రాజ్యాంగదినోత్సవం-2025 సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ , రిజిస్ట్రార్ పి .పద్మ, ప్రిన్సిపాల్ టీ శ్రీనివాస్, హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ డీన్ ప్రొఫెసర్ ఎం. చెన్న బసవయ్య విశ్వవిద్యాలయ డీన్లు ప్రొఫెసర్ కే గంగయ్య, ప్రొఫెసర్ ఏజీ దాము, ప్రొఫెసర్ వై సుబ్బరాయుడు, పొలిటికల్ సైన్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సహ ఆచార్యులు డా ప్రమీల మార్గరెట్ అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నమాచార్య సేనేట్ హాల్లో జరిగిన భారత రాజ్యాంగ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ పరిపాలన,శాసన, కార్య నిర్వాహక పరంగానే ఏ రకమైన సమస్య వచ్చినా న్యాయస్థానాలు రాజ్యాంగాన్ని అనుసరించి పరిష్కారం చూపుతున్నారంటే రాజ్యాంగ గొప్పదనాన్ని ప్రతి విద్యార్థి గుర్తించాలన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి విద్యార్థి పఠించాలని , హక్కులతో పాటు బాధ్యతలను కూడా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. భారత రాజ్యాంగం అందరికీ సమానత్వం ఇచ్చిందని, వేమన కూడా సమానత్వాన్ని గురించి చెప్పారని గుర్తు చేస్తూ ఇవాళ విశ్వవిద్యాలయంలో బాలురతో పాటూ బాలికలు చదువుతున్నారంటే మీ కు రాజ్యాంగం కల్పించిన అవకాశమన్నారు. సమాజం బాగుపడాలంటే ఈర్ష ద్వేషం కోపాన్ని విడనాడి సోదరత్వంతో మెలగాలన్నారు. కీలకోపన్యాసకులు ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ డీన్ ప్రొఫెసర్ ఎం. చెన్న బసవయ్య అండర్స్టాండింగ్ ద కాన్స్టిట్యూషన్, ఫిలాసఫీ ఆఫ్ రిజర్వేషన్స్ అనే అంశంపై సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చారు. భారతీయ సమాజంలో అత్యంత తప్పుగా అర్థం చేసుకనే అంశాలలో రిజర్వేషన్ల సమస్య ఒకటన్నారు. వ్యక్తి గౌరవాన్ని, దేశ ఐక్యతను, సమగ్రతను కాపాడుతూ సోదరభావంతో మనమంతా మెలగాలన్నారు .రిజిస్ట్రార్ ఆచార్య పద్మ మాట్లాడుతూ రాజ్యాంగంలోని ముఖ్య అంశాలను తెలిపారు. ప్రిన్సిపల్ ఆచార్య టి.శ్రీనివాస్ మన రాజ్యాంగాన్ని గౌరవించి నిజాయితీగా, బాధ్యతాయుతంగా వ్యవహరించినపుడే పెద్దలు భావించినట్లు 2050 కంతా దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. డీన్ ఆచార్య గంగయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ చారిత్రక నేపథ్యం గురించి వివరించారు. సైన్స్ డీన్ ఆచార్య దాము మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాయడంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని తెలిపారు. డీన్ ఆచార్య వై.సుబ్బరాయుడు మాట్లాడుతూ నేటికీ సమాజంలో కుల అంతరాలు తొలగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సహా ఆచార్యులు, శాఖాధిపతి కార్యక్రమ కన్వీనర్ డా.పి.ప్రమీళా మార్గరేట్ సభా సమన్వయం చేశారు. పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఆచార్య పార్వతి, డా. బి.ఆర్ సతీష్ బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు..

# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో రన్నర్స్‌గా పెండ్లిమర్రి కస్తూరిభా విద్యార్థినులు




**కలసపాడు: మేజర్‌న్యూస్:** ఇటీవల జాతీయ స్థాయి కబడ్డీ - యూ 19 లో పాల్గొన్న పోటీల యందు పాల్గొన్న కడప జిల్లాలోని బద్వేలు నియోజకవర్గం లోని కలసపాడు పెండ్లిమర్రి,కస్తూరి భా గాంధీ విద్యార్థినిలు,రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల లో రన్నర్స్ గా నిలిచారని కస్తూర్బా గాంధీ విద్యాలయ ప్రిన్సిపాల్ కె. రెడ్డి జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎస్.వాణి,లు కస్తూర్బా గాంధీ విద్యార్దినులు,కల్యాణి, షఫియా,మంజుల,శృతి,మహేశ్వరి,సుమాంజలి,నిహారిక (అములు),కీర్తి,శిరీష, అమరావతి,కీర్తన,లను అభినందించారు. కస్తూరి భా గాంధీ విద్యాలయ ప్రిన్సిపాల్ కే.రెడ్డి జ్యోతి మాట్లాడుతూ అన్ని రంగాలలో బాలులతోపాటు బాలికలు కూడా క్రీడలలో చదువులో సంస్కారంలో ప్రతి విద్యార్థిని ఉండాలని పాఠశాలలో ఉపాధ్యాయులను, పెద్దలను తల్లి దండ్రులను గౌరవించడం నేర్చుకోవాలని కస్తూరి బా గాంధీ విద్యాలయ ప్రతిభను రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చిన క్రీడాకారులను అభినందించారు. శ్రద్ధాశక్తులను అంది పుచ్చుకొని నేటి సమాజంలో మన జిల్లా ,రాష్ట్ర,స్థాయిలో రాణించాలని ప్రిన్సిపాల,రెడ్డి జ్యోతి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల అంబేద్కర్ సర్కిల్ నందు బుధవారండాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ కన్వీనర్ ముత్యాల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ 75 వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజా సంఘాల నాయకులతో, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులతో కలసి ఆయన విగ్రహానికి



గజమాలతో ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనతో విద్య. వైద్యం. న్యాయం. ఉచితంగా అందినప్పుడే పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని అంబేద్కర్ ఆనాడు చెప్పడం జరిగినది. అందులో భాగంగా ప్రభుత్వాలు ఆలోచన చేసి విద్య వైద్యం న్యాయం పేద ప్రజలకు అందించాలని, అందుకు అందరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని భారత దేశంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో నేడు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 75 వ రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లక్కినేని మల్లికార్జున,బండి ఓబులేష్, శ్రీనివాసులు, మూరతోటి ఆలీ వేర్, డాక్టర్ బి సుజిత్ కుమార్, నాగ దాసరి రాజశేఖర్, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ సి భాష., చెన్ను రాజశేఖర్, చిత్త గిరి ప్రణీత్ రెడ్డి,చాపాటి నారాయణరెడ్డి,గంగన్న,ఫణి రావు, కడుగు బాబు, శివ., ఈశ్వర్ ,దళిత సంఘం నాయకులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఏపీఐఐసి డైరెక్టర్ వర్ధిరెడ్డి ప్రసాద్ రెడ్డి అభినందించిన కె.వి సుబ్బారావు



**గోపవరం, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ వర్ధి రెడ్డి ప్రసాద్ రెడ్డి బుధవారం మంగళగిరిలో ఏపీఐఐసి డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం సందర్భముగా ప్రసాద్ ప్రమాణ స్వీకారం అనంతరం వర్ది రెడ్డి ప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేసిన బాలాజీ గ్రూప్ ఎండి ఆర్యవైశ్య వర్ధక సంఘం మాజీ అధ్యక్షుడు కే,వీ సుబ్బారావు బద్వేల్ ఆర్యవైశ్య వర్తక సంఘం ఉపాధ్యక్షుడు గురు రైస్ మిల్ అధినేత చాటకొండు సత్యనారాయణ ప్రసాద్ ఎంసీ ఫర్నిచర్ అధినేత సునీల్ ఆయనతో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, ఘనంగా ఆయనను సత్కరించారు ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డిని శాలువాతో సన్మానించడం జరిగింది.

# అనాధవృద్ధులకు అల్పాహారం

## కేక్ కటింగ్, స్వీట్లు, పండ్లు పంపిణీ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేసినట్లు వైసిపి మండల కార్యదర్శులు పోలేపల్లి గణేష్, కమతం రాజా లు వెల్లడించారు. బుధవారం స్థానిక జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలాభివృద్ధికీ, ప్రజా సమస్యల పరిష్కారానికి జడ్పీటీసీ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. నిత్యం ప్రజాసేవే లక్ష్యంగా ముందుకెళ్లి, ప్రజాధినేతగా పేరు ప్రఖ్యాతలను సొంతం చేసుకున్నట్లు తెలిపారు. నిండు నూరేండ్లు సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు భారతీ, కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామాంజనేయరెడ్డి, ఈశ్వర్, మధు, ముత్యాల అంజీ తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకోండి



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఆర్ఎస్ కొండాపురం గ్రామానికి చెందిన చామల రామమోహన్ రెడ్డి అనే కౌలు రైతుకు ఎకరా సొంత పొలం కూడా లేక పోగా ఏడు ఎకరాల పొలాన్ని గత కొన్నిఏళ్లుగా కౌలుకు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ గత మూడు సంవత్సరాల నుంచి దిగుబడి సరిగా రాక అప్పులు చేసి అప్పుల బాధలను భరించలేక సోమవారం సాయంత్రం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మరణించడంతో అయన కుటుంబ సభ్యులను కౌలు రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి. సుదర్శన్ రెడ్డి కలిసి వివరాలు అడిగి తెలుసుకోగా గత మూడు సంవత్సరాల నుంచి దిగుబడి సరిగా రాక దాదాపు పది లక్షల రూపాయల అప్పు అయినందువలన దిక్కుతోచని పరిస్థితిలో ఉరి వేసుకొని మరణించాడని కుటుంబ సభ్యులు వాపోయారు.ఈ అప్పుల బాధ భరించలేక చనిపోయిన ఆ కుటుంబాన్ని తక్షణం అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని, ఆ కుటుంబ సభ్యులను ఆదుకునే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని మరణించిన రామ్మోహన్ రెడ్డి కుటుంబానికి ధైర్యాన్ని చెప్పివై వి సుదర్శన్ రెడ్డి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఓదార్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎం. జయంతు పాల్గొన్నారు.

# వై.ఎస్. జగన్‌ను కలసిన రెడ్యం సోదరులు



ఖాజీపేట, మేజర్‌న్యూస్: వైయస్సార్ సిపి అధినేత, ప్రజా నేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని మంగళవారం సాయంత్రం పులివెందులలోని వై.ఎస్. జగన్ క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైయస్సార్ సిపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిలు కలసి పలు రాజకీయ విషయాల పై చర్చించారు. ముందుగా రెడ్యెం సోదరులు హెలిపాడ్ వద్ద వై.ఎస్. జగన్ కు స్వాగతం పలికారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొత్తపేట గ్రామపంచాయతీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.విద్యార్థుల్లో రాజ్యాంగంపై అవగాహన పెంపొందించేందుకు ఎంపీడీఓ దివిజ సంపతి ఆధ్వర్యంలో క్విజ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి దివిజ సంపతి, మండల విద్యాశాఖ అధికారి సత్య నాగరాజు, హెడ్‌మాస్టర్ చంద్రశేఖర్, పీడీ నిత్య ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి పావని, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.

# మున్సిపల్ ఎన్నికల సమీక్షా సమావేశం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ప్రొద్దుటూరు అర్బన్-2 కార్యాలయంలో బుధవారం రానున్న మునిసిపల్ ఎలక్షన్ సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు కు చెందిన మోకా మారుతీని భారతీయ జనతా పార్టీ ప్రొద్దుటూరు పట్టణము అర్బన్-2 కి ఉపాధ్యక్షునిగా బాధ్యతలను అప్పగించారు. ఈ నియామక పత్రాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్ రెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు పాలెం కిరణ్ కుమార్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ విక్రాంత్, జిల్లా కార్యదర్శి జయలక్ష్మి, కొర్రపాటి కంబగిరి, రూరల్ అధ్యక్షుడు మురళి, రవి, వెంకటేష్, పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్స్‌లో కాన్స్టిట్యూషన్ డే సెలబ్రేషన్స్



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక రాణీ తిరుమల దేవి కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టీ.చంద్రశేఖర్ రెడ్డి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి భారత రాజ్యాంగం యొక్క అమూల్యమైన ప్రాధాన్యతను విద్యార్థిని విద్యార్థులకు తెలియపరుస్తూ భారత రాజ్యాంగం యొక్క మౌలిక సూత్రాలకు అందరూ కట్టుబడి నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక ఆధ్యాపకేతర బృందం పాల్గొని కాన్స్టిట్యూషన్ డే ప్రతిజ్ఞ చేశారు.

# రాజ్యాంగ విలువల పరిరక్షణ బాధ్యత

## ఎస్టీయూఏపీ జిల్లా అధ్యక్షుడు ఎన్.సంగమేశ్వరరెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విధ్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి స్థానం తాళ్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని చంద్రకళ, రెండో స్థానం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని రెడ్డి సాయి, మూడో స్థానం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ఈశ్వర్ లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు రాజశేఖర్, చంద్రమోహన్, ప్రతాప్ రెడ్డి, డిసి గోవింద్, భాస్కర్ రెడ్డి, లక్ష్మినరసింహ, అక్బర్ బాషా, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావును కలిసిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు.



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావును ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న సెక్రెటరీ ఫణి రావు ఆర్గనైజర్ సెక్రెటరీ రాజు ఆఫీస్ సెక్రటరీ శ్రీనివాసులు బుధవారం కలిశారు. పోరుమామిళ్లలో ట్రాఫిక్ సమస్యలు అసాంఘిక కార్యక్రమాలు సీఐ తో చర్చించడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూస్తానని సీఐ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# చెన్నూరులో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుక

## డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు




**చెన్నూరు, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నూరు మండలంలోని చెన్నూరు-2 గ్రామ సచివాలయంలో ఎంపీడీఓ కిరణ్ మోహన్ రావు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు,సిబ్బంది కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని రాజ్యాంగ నిర్మాత భారత్ రత్న డా.బి.ఆర్.అంబేద్కర్‌ను స్మరించారు.దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మూల సూత్రాలను అందించేలా రూపొందించబడిన భారత రాజ్యాంగాన్ని డా.అంబేద్కర్ 1949 నవంబర్ 26న దేశానికి అంకితం చేసిన సందర్భాన్ని స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి పౌరుడు కాపాడాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేష్ యాదవ్,సర్పంచ్ వెంకటసుబ్బయ్య,మండల కన్వీనర్ విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ కిరణ్ మోహన్ రావు, డిప్యూటీ ఎంపీడీఓ గురువేశ్వర రావు,పంచాయతీ కార్యదర్శి రాజేష్‌తో పాటు సచివాలయ సిబ్బంది,చెన్నూరు గ్రామ పంచాయతీ సిబ్బంది,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సీఎం వైఎస్ జగన్



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులలోని వాసవి కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన వివాహ వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వైఎస్ఆర్సిపి నాయకులు, బలిజ సంఘం సభ్యులు కొంగనపల్లె మురళి, సుభద్ర దంపతుల కుమారుడు సాయికిరణ్ వివాహము స్థానిక వాసవి కళ్యాణ మంటపములో వినీతతో జరిగింది. ఈ వివాహ వేడుకకు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్** : ఏపీ రాష్ట్ర మాల మహానాడు స్టేట్ ప్రెసిడెంట్ జాకట విజయ్ శేఖర్ ఆదేశాల మేరకు రాజ్యాంగ దినోత్సవాని బుధవారం పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కడప జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్యరాజు, కడప జిల్లా యూత్ అధ్యక్షులు జాకెట దినేష్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. రాజ్యాంగం ప్రతి పౌరుడికి అందించిన హక్కులు, బాధ్యతలు మరియు ప్రజాస్వామ్య పరిరక్షణలో మనందరి పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు. యువత రాజ్యాంగస్ఫూర్తిని ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజలలో సమానత్వం న్యాయం స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం ఒంటి రాజ్యాంగ విలువలు మరింత చేయాలని దీక్షతో కార్యక్రమంలో వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, యువత, సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్** : భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఎంపీడీవో వెంకటరమణయ్య రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని చిలమకూరు గ్రామం లో సచివాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ నిలదొక్కుకోవడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుందని ప్రతి పౌరుడు దానిలో పొందుపరిచిన హక్కులు బాధ్యతలను తెలుసుకుని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కుల మత లింగ జాతి వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక ఆర్థిక రాజకీయ సమన్యాయం అందించడమే రాజ్యాంగ లక్ష్యమన్నారు ఇంతటి విలువైన రాజ్యాంగాన్ని అందరూ పర్యవేక్షించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శరత్ కుమార్, గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పక్రృతి వ్యవసాయానికి ప్రాధాన్యత

### రైతన్న మీకోసం కార్యక్రమంలో సంయుక్త వ్యవసాయ అధికారి చంద్రానాయక్

**వల్లూరు మేజర్‌న్యూస్** : మండల పరిధిలోని తోలగంగానపల్లి గ్రామంలో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంయుక్త వ్యవసాయ అధికారి చంద్రా నాయక్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు, వల్లూరు మండల వ్యవసాయ అధికారి కిరణ్‌కుమార్ రెడ్డి, రైతు సేవ కేంద్రం సిబ్బంది ఎస్. దొరబాబు, గ్రామ పశుసంవర్ధక సహాయకురాలు లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు, ఈ సందర్భంగా సంయుక్త వ్యవసాయ అధికారి చంద్రా నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పంచ సూత్రాలు ప్రవేశపెట్టిందని తెలిపారు, రైతుల స్థిరాభివృద్ధి కోసం తీసుకొచ్చిన ఈ పంచ సూత్రాల్లో ప్రధాన అంశాలు ఇలా ఉన్నాయని పేర్కొన్నారు, ప్రతి ఎకరాకు నీటి భద్రత కల్పించడం, డిమాండ్ ఆధారిత పంటల ప్రోత్సాహం, సాగులో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి ప్రాధాన్యత, రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర హామీ అని అదేవిధంగా, ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృత స్థాయిలో ప్రోత్సహిస్తున్నామని చెప్పారు, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలంటే రైతులు నేచురల్ ఎరువులు, పారంపర్య



పద్ధతులు అనుసరించాల్సిన అవసరం ఉన్నదని సూచించారు, నేచురల్ ఎరువుల వినియోగం ద్వారా పంటల నాణ్యత మెరుగుపడటంతో పాటు నేల సారవంతత కూడా పెరుగుతుందని వివరించారు, రైతులకు కొత్త సాగు పద్ధతులు, పంట సంరక్షణ, పోషక నిర్వహణపై ప్రాక్టికల్ మార్గదర్శకాలు అందించారు, గ్రామంలో రైతులు, మహిళా రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆప్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు - భారత రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శం

**వేంపల్లె మేజర్‌న్యూస్** : ఆమ్‌ఆద్మీపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా, సహాయ కన్వీనర్ దాదాపీర్ లు అన్నారు. బుధవారం స్థానిక పులివెందుల రోడ్డులో పార్టీ సభ్యులతో కలిసి వేడుక చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ ఆమ్‌ఆద్మీపార్టీ సామాన్య వ్యక్తుల పార్టీ అని, 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు వెల్లడించారు. అలాగే భారత రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శం అని అన్నారు. ప్రపంచంలోనే అత్యున్నత కలిగినది మన రాజ్యాంగం, నేడు రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందన్నారు. ఆర్థిక సామాజిక, రాజకీయ రుగ్మతలను రాజ్యాంగం తొలగించిందని, అయితే అంబేద్కర్ ఆశయాలను పాలకులు కాల రాస్తోన్నారని మండిపడ్డారు. కొన్ని వ్యవస్థలు రాజ్యాంగ స్ఫూర్తిని నీరుగార్చే స్థితికి తయారై, సామాన్య పౌరుల జీవితాలు చిన్నాభిన్నం అవుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆప్ సభ్యులు పీరుబాషా, ఖదీర్, అల్లాబకష్, గౌస్, బాబ్జీ, అహ్మద్, రఫీ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్సీపీ వేముల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డిని పరామర్శించిన వైఎస్ జగన్

**వేముల మేజర్‌న్యూస్** : వేముల మండలం లోని వేల్పులలో బుధవారం ఉదయం వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటించారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వేముల మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి ఇంటికి వెళ్లి లింగాల రామలింగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల టీడీపీ గూండాల దాడిలో తీవ్రంగా గాయపడినా రామలింగారెడ్డి విశ్రాంతి అనంతరం ఇంటికి చేరుకోవడం తో విషయం తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి తో కలిసి లింగాల రామలింగారెడ్డి,మాజీ కడప జిల్లా గ్రంథాలయ ఛైర్పర్సన్ లింగాల ఉషారాణి దంపతులను రాము తల్లి పార్వతమ్మలను పరామర్శించి కుటుంబ సభ్యుల కు ధైర్యం చెప్పారు.రాము కుటుంబ సభ్యులకు అన్నివిధాల అండగా ఉంటాము అని,పార్టీ అన్నివిధాల అండగా ఉంటుంది అని వారు అన్నారు.అనంతరం కుటుంబ సభ్యులను పేరు పేరున పలకరించి పరామర్శించారు.మాజీ ముఖ్యమంత్రి వేల్పుల రాకతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దారిపొడువున వేముల మండలం నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఘనస్వాగతం పలికారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వేల్పుల లో గజమాలతో వేల్పుల రాము స్వాగతం పలికారు.అలాగే అడుగడుగున ప్రజలు జననీరాజనాలు పలికారు.అనంతరం దారిపొడువున ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివాదం చేస్తూ పులివెందుల లోని క్యాంప్ కార్యాలయం కి చేరుకున్నారు.ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి,ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి,వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేంపల్లి మండల కన్వీనర్ కల్లూరు చంద్ర ఓబుల్ రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పిసిబి సభ్యులు మరక శివకృష్ణరెడ్డి నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.



## చింతలపల్లి శంఖవరం ఆయకట్టు భూముల రైతులకు నీరు అందించాలి

**కలసపాడు మేజర్‌న్యూస్** : కలసపాడు మండలంలోని చింతలపల్లి శంఖవరం ఆయకట్టు భూముల రైతులకు నీరు అందించాలని, శంఖవరం గ్రామ ప్రజలు మరియు ఆయకట్టు రైతులు అన్నారు. బుధవారం పాత్రికేయులతో మాట్లాడుతూ తెలుగు గంగ కాలవ నుండి వచ్చే నీటిని తూముల ద్వారా కాలవ కింద ఉండే భూములకు ఇరిగేషన్ అధికారులు నీరు వచ్చేటట్లు చూసి చూడాలి. అయితే ఈ రెండు చెరువుల కింద ఉన్న ఆయకట్టు భూములకు నీరు అందడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం తెలుగు గంగ నీటిని తూముల ద్వారా విడుదల చేయాలంటే పిల్ల కాలవలు సరిగా లేనందువల్ల నీటిని విడుదల చేయడం లేదని వారు అంటున్నారు. గతంలో తూములకు బండలు వేసి ఉంచారు. నీరు వచ్చే సమయానికి ఆ బండలను తొలగించలేక అట్లాగే ఉంచుతున్నారు. అయితే బ్రిటిష్ కాలం నాటి కట్టడాలను చూసి అధికారులు సెట్టర్లు ఏర్పాటు చేయాలని, చెరువు కట్టల మీద పెరుగుతున్న కంపచెట్లను తొలగించి కట్టల పునరుద్ధరీకరణ చేయాలని, వీటిని పునరుద్ధరిన చేస్తే శంఖవరం, చింతల పల్లె, గ్రామాల కింద ఉన్న సుమారు 13 ఎకరాలు ఆయకట్టులోకి వస్తుందని, లేనిపక్షంలో బీడు భూములుగానే ఉంటాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తెలుగు గంగ అప్పర్ సాగిలేరు ప్రాజెక్టు చైర్మన్ సంధి రెడ్డి పట్టాభిరెడ్డిని వివరణ కోరగా, శంఖవరం నుండి చింతలపల్లె మధ్యలో ఉన్న పిల్ల కాలువలను తీసి నీటిని ఆయకట్టు రైతులకు అందించే విషయంలో అధికారులతో మాట్లాడి తన వంతు కృషి చేస్తానన్నారు.



# పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## - పంచాయతీ రాజ్ డీఇ సుధాకర్ రెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్ : సిసి రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పంచాయతీ రాజ్ డీఇ సుధాకర్ రెడ్డి సంబంధిత కాంట్రాక్టర్ కి ఆదేశించారు. బుధవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జడ్పీ నిధుల కింద రూ. 10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రోడ్డు వ్యవస్థ అధ్వానంగా తయారై ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, సిసి రోడ్డు నిర్మాణం పూర్తేతే ఆ ఇబ్బందులు తొలగిపోతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పట్టణాధ్యక్షులు చల్లాను సన్మానించిన టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: టిడిపి పట్టణాధ్యక్షులుగా చల్లా రాజగోపాల్ యాదవ్ బుధవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసారు. కాగా ఈ సందర్భంగా ప్రొద్దుటూరు 11 వ వార్డు టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి చల్లా రాజగోపాల్ యాదవ్ ను దుశ్శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రొద్దుటూరు టిడిపి పట్టణాధ్యక్ష పదవికి అర్హుడని, పదవికి 100 శాతం న్యాయం చేస్తారని వివరించారు. చల్లా రాజగోపాల్ యాదవ్ టిడిపి పార్టీని మరింత బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు నూతన కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారం లోకి తేవడానికి వారంతా సమిష్టిగా కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దామాషా రిజర్వేషన్లు కల్పించాలి



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల స్థానిక శ్రీశ్రీ కేఫ్ నందు రిజర్వేషన్ల పరిరక్షణ సమితి రిజర్వేషన్ ఎంప్లాయిమెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని భారత రాజ్యాంగం పౌరులకి సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో జనాభా దమాషా రిజర్వేషన్లను 44 శాతానికి పెంచాలని కోరారు. భారతదేశంలోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ తెలంగాణ రాష్ట్రంలోనూ వెనుకబడిన వర్గాల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం కల్పించినటువంటి ఉపాధి మార్గాలు ఉద్యోగ అవకాశాలలో జనాభా దమాషా పద్ధతిలో ఇవ్వడం ద్వారా సామాజిక న్యాయం సాధ్యమవుతుందని తెలియజేశారు.రాబోయే రోజుల్లో బీసీ వర్గాల్లో చైతన్యం నింపి 44 శాతం రిజర్వేషన్ సాధించడానికి కార్యాచరణ రూపొందించడం బీసీ ఉద్యమం జరుగుతుందని తెలిపారు.కడప జిల్లా రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు దేరంగుల ప్రశాంత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన రక్షణలు వెనుకబడిన సామాజిక వర్గాలు అందని ద్రాక్షలా ఉన్నాయని విద్య, చైతన్యం పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి సోమలూరు రాజా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బిసిలకు టిడిపి లోనే పెద్దపీట - టిడిపి పట్టణాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : బిసిలకు కేవలం టిడిపి లోనే పెద్దపీట వేస్తున్నారని టిడిపి పట్టణాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. బుధవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో ప్రొద్దుటూరు పట్టణ కార్యవర్గం కొలువుదీరింది. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షులుగా చల్లా రాజగోపాల్ యాదవ్, ఉపాధ్యక్షులుగా ఖలీల్, ప్రధాన కార్యదర్శి గా నల్లబోతుల నాగరాజు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా గంజికుంట ఆంజనేయులు, అంజనమ్మ, బాషు, కార్యదర్శులుగా పరమేష్, రాజసింహారెడ్డి, విజయసింహుడు, కోశాధికారిగా కాకుమాని ఆనంద్ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోనే బిసిలకు సముచిత స్థానం కల్పిస్తారని వివరించారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కూడా బిసి లను రాజకీయంగా ప్రోత్సహించడంలో ముందుంటారని కొనియాడారు. ఇటీవల తనికంటి శ్రీనివాసులు అనే బిసి వ్యక్తికి పోలీసులు అన్యాయం చేయాలని చూస్తే వారి పక్షాన నిలబడి న్యాయం చేయడం హర్షణీయం మన్నారు. బిసిలంతా టిడిపికే ఓటేయాలని సూచించారు. రాష్ట్రంలో మరో 15 సంవత్సరాల పాటు కూటమి పాలన వుంటేనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని వివరించారు. సేవా తత్పరుడు, ప్రజలకు అందుబాటులో వుండే వ్యక్తి చల్లా రాజగోపాల్ యాదవ్ - ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిటిడిపి పట్టణాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్సేవా తత్పరుడు, ప్రజలకు అందుబాటులో వుండే వ్యక్తి అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. ఆయన సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటుందని స్పష్టం చేశారు. టిడిపి అభివృద్ధికి చిహ్నం అన్నారు.పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి ప్రొద్దుటూరు పట్టణ టిడిపి కార్యవర్గ సభ్యులు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి సూచించారు. పార్టీ పట్ల నిబద్ధత వున్న చల్లా రాజగోపాల్ యాదవ్ కు టిడిపి పట్టణాధ్యక్ష పదవి ఇవ్వడం శుభపరిణామం అన్నారు. పార్టీ సూచనలు పాటిస్తూ ప్రజలకు పార్టీ కార్యక్రమాలు వివరించాలన్నారు. కూటమి ప్రభుత్వం దేశంలోనే అధిక పింఛన్ అందిస్తోందని, ఒకవైపు సంక్షేమం, మరో




వైపు అభివృద్ధి చేస్తున్నారని, ప్రస్తుతం పెట్టుబడుల రాకతో మరో మూడేళ్లలో సంపద సృష్టి జరుగుతుందని వివరించారు. రాజకీయాల్లో నిజాయితీ కలిగిన వ్యక్తి, రాజకీయాల్లో అనుభవజ్ఞుడు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, తెలుగుదేశం పార్టీ ప్రొద్దుటూరు పరిశీలకుడు ప్రసాద్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ హుస్సేన్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి గారు,రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ %ూ% టీడీపీ ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు పేట చంద్రశేఖర్, నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి, కె. సి. కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, చెన్నమరాజుపల్లె సొసైటీ అధ్యక్షులు పల్లేటి చంద్రశేఖర్ రెడ్డి, టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, కామిశెట్టి బాబు, టీడీపీ రాజుపాలెం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బీసీ నాయకులు బొర్రా రామాంజనేయులు, ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్ , టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు బోగా శివకళ్యాణి, ప్రొద్దుటూరు మండల కమిటీ సభ్యులు, రాజుపాలెం మండల కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లింగాయపల్లిలోని రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ : సంయుక్త వ్యవసాయ సంచాలకులు చంద్రనాయక్

కమలాపురం మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నల్లింగాయిపల్లి రైతు సేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సంయుక్త వ్యవసాయ సంచాలకులు చంద్ర నాయక్ ,. రైతన్న మీకోసం కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు సలహాలు సూచనలను అందించినారు. అధిక దిగుబడి నిచ్చే మంచి నాణ్యమైన పంటలను పండించాలని తెలిపారు. ఏపీఎంఐపి స్కీం ద్వారా రైతులకు 90 శాతం సబ్సిడీ కింద డ్రిప్ పరికరాలను మరియు స్ప్రింక్లర్లను 100% సబ్సిడీతో %ఎ, ?% రైతులకుఅందిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంలో టెక్నాలజీ ద్వారా అనేకమైన ఉపయోగాలు ఉన్నాయని తెలియజేశారు. రైతులు ప్రతి మూడు పంటలకు ఒకసారి మట్టి పరీక్షలను చేయించుకోవాలని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను లేదా సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు చేసి నాణ్యమైన పంటలు పండించాలని తెలిపారు. రసాయనక మందులు మరియు ఎరువులను తగ్గించి వాడాలని వీటి ద్వారా చీడపీడలు అధికమవుతాయిని సాగు ఖర్చు కూడా పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు అకిషా, మరియు రైతులు పాల్గొన్నారు.



# రైతులకు మేలు చేసిన ఘనత జగన్ రెడ్డికే

## భూమిరెడ్డి వ్యాఖ్యలు అసత్యాలు - జగన్ రైతు సమస్యల కోసం పర్యటిస్తున్నారు

## వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఇస్మాయిల్



కమలాపురం మేజర్‌న్యూస్ : అరటి తోటలను పరిశీలించి రైతుల సమస్యలపై మాట్లాడిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలకు, ఆపై టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చేసిన ఆరోపణలకు వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఇస్మాయిల్ రీకౌంటర్ ఇచ్చారు, కమలాపురంలో విలేకరుల సమావేశంలో ఇస్మాయిల్ మాట్లాడుతూ జగన్ పరిశీలించిన రైతుల వేదన అసలు నిజం, తోటల్లోనే మాగిపోతున్న అరటి గెలలు చూసి రైతుల బాధను అర్థం చేసుకున్నారు, కానీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వాస్తవాలను వక్రీకరించి రాజకీయ ప్రయోజనాల కోసం ఆరోపణలు చేయడం దురదృష్టకరం అన్నారు, గత వైసీపీ ప్రభుత్వంలోనే పులివెందులలో 600 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో సమగ్ర అరటి కోల్డ్ స్టోరేజ్ నిర్మించబడింది, రైతుల కోసం చేసిన పని అది ఇప్పుడు 18 నెలలు గడిచినా కూటమి ప్రభుత్వం ఓ కోల్డ్ స్టోరేజ్ కూడా నడపలేకపోతే దానికి జగన్ దే బాధ్యత ఎలా అవుతుందన్నారు, జగన్ రైతుల కోసం చేసిన మద్దతు, పథకాలు, సబ్సిడీలను ప్రజలు చూశారు, భూమిరెడ్డి విసిరే సవాళ్లు రాజకీయ స్టంట్లు మాత్రమే, గతంలో రైతులు నిలబెట్టిన జగన్ను విమర్శించే ముందు, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఏమి చేసింది అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాలి అని ఎద్దేవా చేశారు, కూటమి ప్రభుత్వం పదిలో ఒక్క మేలు చేయకపోయినా, విమర్శలే చేస్తోంది, రైతు కోసం క్షేత్రస్థాయిలో నిలబడుతోంది జగనే, పులివెందుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా రైతు సమస్యలతో జగన్ ఉన్నారే తప్ప, రాజకీయాల్లో నిందల ద్వారా సమస్యలు పరిష్కారం కావు అని, రైతులకు రాష్ట్ర ప్రజలకు చెప్పిన విధంగా అభివృద్ధి చేసి పథకాలు అందించాలని తెలిపారు..

# అత్యాధునిక హంగులతో నేడు ఉత్సవ్ కన్వెన్షన్ ప్రారంభం

చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్. : చింతకొమ్మదిన్నె మండలం మామిళ్ల పల్లె పంచాయతీ ఇందిరా నగర్ దగ్గర అత్యాధునిక సౌకర్యాలతో నేడు ఉత్సవ్ నూతన కళ్యాణ మండపం ప్రారంభం కానున్నట్లు ఉత్సవ్ కన్వెన్షన్ ప్రొప్రైటర్ ఏటూరు రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనిక ప్రజలతో పాటు చిన్న మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశామని కాబట్టి మండలంలోని ప్రజలతో పాటు కడప ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే నేడు జరిగే ప్రారంభానికి ఆత్మీయ బంధువులు, స్నేహితులు మండల ప్రజలు అందరూ కుటుంబ సమేతంగా వచ్చి మమ్మల్ని ఆశీర్వదించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# అరటి రైతులపై జగన్ పర్యటన నాటకం

పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల పర్యటనలో జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే వాళ్ల పార్టీకి సంబంధించిన అరటి రైతుల తోటలోకి వెళ్లి అవాస్తవాలు మాట్లాడుతున్నాడు అరటికి ఇప్పుడిప్పుడే ధర పెరుగుతుంది వైసీపీ హయాంలో ఆదర్శ రైతు అని చెప్పుకునే నల్లపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన బలరాం రెడ్డి అనే వాళ్ళ ఊర్లోనే ఈరోజు అరటి ధర మొదటి గెల తొమ్మిది వేలకు పైగా ధర పలుకుతుంది రెండే గల ఏడు వేలకు పైగా ధర మార్కెట్లో పలుకుతుంది పులివెందుల ఎమ్మెల్యే అరటి వెయ్యి రెండు వేలు మాత్రమే ఉంది అని మాట్లాడుతున్నాడు కావాలంటే ఆ ఆదర్శం రైతునే అడుగు నీ పక్కనే ఉన్నాడు వైసీపీ హయాంలో ఎన్నడు అరటి ధర 30. 35 వేలు పోలేదు ఆయన చెప్పిన ధరల స్థిరీకరణ నీ ది కూడా అమలు చేయలేదు అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## ఘనంగా జడ్పీటీసీ జన్మదిన వేడుకలు




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వేంపల్లె మండలం జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఎంపిటిసి దంపతులు పద్మా జయలక్ష్మీ, రాజ్ కుమార్ లు వెల్లడించారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిటిసి దంపతులు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు జడ్పీటీసీ రవి కుమార్ రెడ్డి అహర్నిశలు మండలాభివృద్ధికీ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారన్నారు. నిండు నూరేండ్లు సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మణిగోపాల్ రెడ్డి, కటిక చంద్రశేఖర్, హబిబుల్లా, మెహతాబ్, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికీ పదవీ విరమణ తప్పదు

### పదవి విరమణ కార్యక్రమంలో తులసిరెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగికీ పదవి విరమణ తప్పదని మాజీ రాజ్యసభ సభ్యుడు డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం శివమునెమ్మ పదవి విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దాదాపు 42 ఏళ్ల పాటు ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయురాలుగా విద్యా రంగానికి శివమునెమ్మ ఎంతో సేవా చేశారన్నారు. పదవి విరమణ అనంతరం తన శేష జీవితాన్ని సమాజ శ్రేయస్సు కోసం వినియోగించాలని తులసిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పాంశాల కమిటీ అధ్యక్షుడు వల్లెపు బాబ్జీ, టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, ఎస్టీయూ ఏపీజిల్లాఅధ్యక్షుడు సంగమేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ పురోగతికి రాజ్యాంగమే స్ఫూర్తి

### జనసేన నేత దాసరి రవిశంకర్



వేంపల్లె, మేజర్‌న్యూస్: దేశ పురోగతికి భారత రాజ్యాంగమే స్ఫూర్తి అని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపం అని, పౌరులు, పాలకులు, పాలన యంత్రాంగం, అత్యున్నత చట్టాలు, స్వేచ్ఛ, సమానత్వం సర్వతోముఖాభివృద్ధికీ రాజ్యాంగం హామీ ఇచ్చిందన్నారు. రాజ్యాంగం ఆమోదించిన జ్ఞాపకార్థం నవంబర్ 26న సంవిధాన్ దివస్ గా జరుపుకుంటారన్నారు.

## రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి

### ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి భారత రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. బుధవారం ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం నవంబర్ 26న సంవిధాన్ దివస్ గా జరుపుకుంటారన్నారు. ప్రజాస్వామ్యానికి బలమైన పునాది దేశ రాజ్యాంగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ డా.రవికుమార్, ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, అధికారులు రత్నకుమారి, కోటేశ్వరి, గోవర్ధన్, తిరుపతిరెడ్డి, సుబ్బరాయుడు, కళ్యాణ్ చక్రవర్తి, వార్డెన్ విమల, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ల నోటిఫికేషన్ ప్రతులను దగ్ధం చేసిన సిఐటియు నాయకులు

**గోపవరం, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను ఏకపక్షంగా ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించి లేబర్ కోడ్‌ల అమలుకై ఇచ్చిన నోటిఫికేషన్ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కో-కన్వీనర్ పి.సి కొండయ్య మాట్లాడుతూ లేబర్ కోడ్ల వల్ల కార్మిక సంఘాలు సుదీర్ఘ పోరాటాల ద్వారా ఎంతగానో కష్టపడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు నిర్వీర్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలు ఇప్పటివరకు కొంతమేరకు కార్మికుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ వచ్చాయని,అనేక పరిమితులు వున్నప్పటికీ, వేతనాలు, పనిగంటలు, సామాజిక భద్రత, పారిశ్రామిక భద్రత, తనిఖీ, సమిష్టి బేరసారాలు వంటి హక్కులు కొంతవరకు అమల్లో వుండేవని ప్రస్తుత చట్టాలను కార్మికులకు మరింత అనుకూలంగా మార్చడానికి బదులుగా, కార్మికుల హక్కులను నీరుగార్చే కొత్త లేబర్ కోడ్లు అమలు చేయడం దురదృష్టకరమన్నారు. కార్మికుల హక్కులు దీర్ఘకాలం నుండి వున్నాయని, అవన్నీ వారు పోరాడి సాధించుకున్నవేనని, కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేయడం ద్వారా యజమానులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. పెట్టుబడిదారులను రక్షించడం కోసం కార్మికులకు భద్రత లేకుండా వుండేలా ఈ కోడ్లు రూపొందించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక వర్గం సమ్మె చేసే హక్కును లేకుండా చేయాలని, కార్మికులు చేసే ఏ కార్యక్రమం



అయినా నేరపూరితం చేయాలని ఆ కోడ్లు చెబుతున్నాయని, కార్మికులతో చర్చలు, సంప్రదింపులు జరపకుండా కోడ్లను అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య, రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించాలని, కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ప్రతిఘటించేందుకు, మరింత సమగ్రమైన రీతిలో కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలను నిర్మించడంలో భాగస్వామ్యం కావాలని అన్ని కార్మిక సంఘాలు,ప్రజాస్వామ్య శక్తులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఇ. ఓబులేసు, పి.శ్యామ్ ప్రవీణ్, పట్టణ కమిటీ సభ్యులు పి.చాంద్ బాషా,డి.హరి,కె.శివ కుమార్, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష -కార్యదర్శులు ఎన్. సత్యరాజు, కె.నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు పునాది భారత రాజ్యాంగం

### అధ్యాపకుడు డా.బాలగొండ గంగాధర్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** దేశ ఐక్యతకు పునాది భారత రాజ్యాంగం అని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం అధ్యాపకుడు డా.బాలగొండ గంగాధర్ అన్నారు. బుధవారం కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనుభవిస్తూ సమాజంలో ఆ ఆలోచనలు కలిగేలా మార్గ దర్శకులు కావాలని పిలుపునిచ్చారు. అలాగే విద్యార్థులకు పోటిలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ మహాసభ



**కమలాపురం మేజర్ న్యూస్:** ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ మహాసభ రేపు అనగా 28వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక కమలాపురంలో జరగనున్నట్లు ప్రతి ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మరియమ్మ ఏరియా కార్యదర్శి వరలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక కమలాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 24 X 7 సమయంతో ప్రజల సమస్యల పైన బాగోల పైన గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న ఆశా వర్కర్స్ సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీనవేశాలు లెక్కేస్తున్నాయని పరిష్కరించకపోగా కొత్త సమస్యలతో పనివారాన్ని పెంచుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సన్నద్ధమవుతున్నట్లు వారు తెలిపారు ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన ఆందోళనకు పోరాటానికి సంసిద్ధం కావడానికి కమలాపురం నియోజకవర్గ మహాసభలు వేదిక కానున్నాయని ఈ మహాసభలకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యు మరియమ్మ కే కల్పన ఏఐటియుసి కమలాపురం ఏరియా అధ్యక్ష కార్యదర్శులు డి రాణి బి చంద్ర శేఖర్ లు హాజరవుతున్నట్లు నియోజకవర్గంలోని ఆశ వర్కర్లు అందరూ పాల్గొని మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు అమ్ములు సుధారాణి మంజుల అనిత తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన పస్తం అంజి



కడప టౌన్, మేజర్‌న్యూస్: బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజి ఆధ్వర్యంలో కడప నగరం లోని కొత్త కలెక్టర్ ఆఫిసు నందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం మునకు పూల మాలలు వేస్తు ఘననివాళులు అరిపించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పస్తం అంజి మాట్లాడుతూ నేటికీ రాజ్యాంగం అమలు చేసి 76 సమూత్సరములు అన్ని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కాకా అన్ని కులాలకు ఆయనే ఆశ జ్యోతి అన్ని ఆయన పుణ్యం మున ఈరోజు అణగారినకులాలు వారికీ విద్య వైద్యం రాజకీయలలో అడుగులు వేస్తు రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తురు అన్ని ఆయన ఒక కులానికో మతానికి చెందినవాడు కాదు అన్ని ఆయన అదిరి ఆత్మబందువు అన్ని పస్తం అంజి కొనియాడారు. ఈ కార్యక్రమములో మనవాహక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు రిపబ్లికన్ పార్టీ లీగల్ చేర్మెన్ అడ్వొకెట్ వై రమేష్ బాబు, వర ప్రసాద్, రవి కుమార్,ప్రదీప్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రపంచానికి స్ఫూర్తి

### న్యాయవాది ఉదయ్ కిరణ్, నరసింహ మాదిగ



**కమలాపురం, మేజర్‌న్యూస్:** 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కమలాపురం మూడు రోడ్ల సర్కిల్‌లో ఉన్న రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి న్యాయవాది, జాతీయ అంబేద్కర్ సేవాగ్రహిత ఉదయ్ కిరణ్, ఎమ్మార్పీఎస్ కడప జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ మాదిగ ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం నినాదాలు చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని జనం ముందుకు చాటారు, కార్యక్రమంలో అల్ఫ్రెడ్, రాజేష్, రెడ్డయ్య, రమణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్, నరసింహ మాదిగలు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే భారత సమాజ నడవడికకు పునాది, 76 సంవత్సరాలు గడిచినా ఆ రాజ్యాంగం న్యాయస్థానాలు, ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులకు మార్గదర్శకంగా నిలుస్తోంది అన్నారు, మన రాజ్యాంగం స్ఫూర్తిని అనుసరించి అనేక దేశాలు తమ రాజ్యాంగాలను రూపొందించుకున్నాయి, అంబేద్కర్ దూరదృష్టి, మేధస్సు కారణంగానే భారత రాజ్యాంగం ప్రపంచంలో అత్యుత్తమమైనదిగా గుర్తింపు పొందింది అని పేర్కొన్నారు, బాబాసాహెబ్ రచించిన విలువలు, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ భావాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకమని తెలిపారు..

# భూమిలేని నిరుపేదలకు భూములు కేటాయించాలి



కాశినాయన, మేజర్‌న్యూస్: మండలంలోని బాలాయపల్లి గ్రామంలో ఉన్న ఎస్సీ మాదిగ భూమి లేని 30 మంది నిరుపేదలకు భూములను కేటాయించాలని, బాలాయపల్లి గ్రామ ప్రజలు ,గ్రామ పెద్ద ముండ్లపాటి రాబర్ట్ పేర్కొన్నారు. బుధవారం ఎస్సీ కాలనీ సమస్యలపై వారు మాట్లాడుతూ, ఎస్సీ కాలనీలో సుమారు 120 కుటుంబాలు, 600 మంది జనాభా కలిగిన గ్రామంలో, కొంతమందికి నివసించేందుకు ఇంటి స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే భూమిలేని నిరుపేదలు 30 కుటుంబాల వారు ఉన్నారు. వీరికి ప్రభుత్వ భూములు కేటాయించి ఆదుకోవాలని ఆయన అన్నారు.

# ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు



కాశినాయన, మేజర్‌న్యూస్ : “ప్రభుత్వం అనునది శరీరమైతే రాజ్యాంగం అనునది ఆత్మ” వంటిదని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఖాసిం వల్లి పేర్కొన్నారు. బుధవారం కాశినాయన మండలంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, బాలాయ పల్లి నందు 76వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు హెచ్.ఎమ్ పల్లా దస్తగిరి బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఖాసిం వల్లి మాట్లాడుతూ... “భారత రాజ్యాంగ విశిష్టత, గొప్పతనం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రజాస్వామ్య విలువలు, హక్కులు, బాధ్యతలు గుర్తెరిగి విద్యార్థులు అంతా మంచి పౌరులుగా తయారవ్వాలని ఆయన ఆకాంక్షించారు”.రాజ్యాంగం పుస్తకాలలో ఉంటే ప్రయోజనం లేదని,అది ప్రజల చేతుల్లో ఆయుధంలా నిలవాలన్నారు.ఆ తర్వాత అంబేద్కర్ వేశాధారణ లో కనిపించి, ప్రస్తుత పరిస్థితులలో రాజ్యాంగ స్థితి గతులు గురించి మాట్లాడటం జరిగింది. హెచ్.ఎం పల్లా దస్తగిరి బాబు మాట్లాడుతూ... “రాజ్యాంగానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని విద్యార్థులు తల్లిదండ్రులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది”.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల కమిటీ చైర్మన్ కందుల. నిర్మల,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులతో ముందస్తు జాతీయ లోక్ అదాలత్ మీటింగ్

**కడప, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ డాక్టర్ సి.యామిని, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు గౌరవ రాజంపేట మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు ఇంచార్జ్ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి ఎస్.ప్రవీణ్ కుమార్, కడప గౌరవ నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దీన బాబు మరియు గౌరవ కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు 13-12-2025 వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా, ముందస్తు జాతీయ లోక్ అదాలత్ మీటింగ్ న్యాయ సేవా సదన్ కడప నందు పోలీస్ అధికారులకు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కువ కేసులు రాజీ అయ్యేవిధంగా కృషి చేయాలని కోరారు. పోలీసు స్టేషన్ల వారీగా కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వెంకటాద్రి, పొద్దుటూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి పి భావన, కడప సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఏ వెంకటేశ్వర్లు, మైదుకూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి రాజేంద్రప్రసాద్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ, బుడ్డా కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలి

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** తొలి స్వాతంత్ర్య యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, మహాదాత బుడ్డా వెంగళరెడ్డి కాంస్య విగ్రహాలను కడప నగరంలో ఏర్పాటు చేయాలని ఇంటాక్‌సహా వివిధ ప్రజా సంఘాల నాయకులు కోరారు. బుధవారం కడప ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఇంటాక్ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు లయన్ కె.చిన్నపరెడ్డి మాట్లాడుతూ సిపాయిల తిరుగుబాటుకు పదేళ్ల ముందే ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనకు వ్యతిరేకంగా నరసింహారెడ్డి సాయుధ సమరం సాగించి ఉరికంభాన్ని ముద్దాడారన్నారు. ఉయ్యాలవాడ తిరుగుబాటు జాతీయోద్యమానికి ఎంతో స్ఫూర్తి,నిచ్చిందని పేర్కొన్నారు.1866 డొక్కల కరువులో తిండిలేక రాయలసీమలో వేలాది మంది మృత్యువాత పడ్డారన్నారు. నాటి ప్రభుత్వం కూడా స్పందించని దశలో ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన బుడ్డా వెంగళరెడ్డి కరువు పోయే వరకు వేలాదిమందికి అంబలి పోసి ప్రాణాలు నిలిపారన్నారు. ఆయన దాతృత్వానికి అబ్బురపడిన విక్టోరియా మహారాణి వెంగళరెడ్డికి బంగారు పతకాన్ని బహూకరించి ఘనంగా సత్కరించిందన్నారు. భావితరాలకు స్ఫూర్తినిచ్చేందుకు వీలుగా వారిరువురి విగ్రహాలు కడప నగరంలో ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే మాధవీరెడ్డి స్పందిస్తూ ఆ విషయం తన దృష్టిలో కూడా ఉందని, తగిన సమయంలో విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ డైరెక్టర్ డాక్టర్ అవటాల రామాంజులరెడ్డి,



రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మప్రియ చంద్రారెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య జోనల్ చైర్మన్ అనంతబొట్ల వెంకట సుబ్బయ్య, జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి, గౌరీశంకర్, లోకసత్తా పార్టీ అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ, ఇంటాక్ ప్రతినిధి శివశంకర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులుగునిశెట్టి సాయి, సంపత్, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు పాల్గొన్నారు.

# పెద్ద జొన్నవరంలో ‘పల్లె నిద్ర’ కార్యక్రమంలో పాల్గొన్న పి.ఎస్.ఐ జగదీశ్వర్ రెడ్డి




**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు దువ్వూరు పి.ఎస్ పరిధిలోని జొన్నవరంలో ‘పల్లె నిద్ర’ కార్యక్రమంలో పాల్గొన్న పి.ఎస్.ఐ జగదీశ్వర్ రెడ్డి, సిబ్బంది. అనంతరం వారు గ్రామస్తులతో సమావేశం నిర్వహించి,వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో చాలామంది వ్యక్తులు సైబరు మోసాలకు గురవుతున్నారని, నేరాలు జరుగుతున్న తీరును ప్రజలకు వివరించి, అప్రమత్తంగా ఉండాలని కోరారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొని కొంతమంది సైబరు నేరగాళ్ళు వాట్సాప్ కాల్స్ చేసి తమను డిజిటల్ అరెస్టు చేస్తున్నామని, ఇంటి నుండి బయటకు వెళ్ళ వద్దని, మాదక ద్రవ్యాల కేసులో ఇరుక్కున్నారని, ఆధార్ కార్డును దుర్వినియోగం చేసారని, మీ పిల్లలపై డ్రగ్స్ కేసు నమోదయ్యిందని, సిబిఐ లేదా ఎన్ఫోర్స్మెంట్ లేదా సిఐడి లేదా కోర్టు నుండి అధికారులుగా పరిచయం చేసుకొని, బెదిరింపులకు పాల్పడుతుంటారని, చివరకు సహాయం చేస్తున్నట్లుగా నమ్మబలికి, అమాయకుల నుండి డబ్బులను కొల్లగొడుతున్నారన్నారు. ఇటువంటి నేరగాళ్ళు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, ఎవరైనా ఈ తరహాలో ఫోన్ కాల్ వస్తే సమాచారాన్ని డయల్ 112 లేదా 1930కు అందించాలన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తు చేశారు. డయల్ 100/112 (అత్యవసర సహాయం), చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ), గృహ హింస 181, మహిళ వేధింపులు 1091, సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930 సైబర్ మిత్ర పిల్లలను బాగా చదివించుకోవాలని, ఉత్తమ మార్గంలో నడిపి, ఉన్నత స్థానాలకు చేరుకొనే విధంగా చూడాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం..!

## వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్



**కడప, మేజర్‌న్యూస్:** అన్నదాతల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పంచ సూత్రాలు, సాగు విధానంలో తీసుకువస్తున్న వినూత్న మార్పులపై రైతులకు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “రైతన్నా.. మీకోసం” కార్యక్రమంలో భాగంగా.. మూడవ రోజు బుధవారం జిల్లాలోని వల్లూరు మండలం టిజి పల్లెలో రైతుల ఇంటి వెళ్లి రైతు సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన కరపత్రాలను ఆయాన రైతులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రైతన్నా మీ కోసం కార్యక్రమం ద్వారా 3వ రోజు వరకు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1,20,932 మంది రైతు కుటుంబాలను సందర్శించడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ, సబ్సిడీ విత్తనాల పంపిణీ తదితర అంశాలతో పాటు.. ప్రస్తుత రబీ సీజన్లో ఎదురయ్యే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై రైతులతో చర్చించారు. నర్సరీల ఏర్పాటు, సబ్సిడీలు, మైక్రో ఇరిగేషన్ పథకాలు, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు సహకారం వంటి చర్యలతో ఉద్యానవన శాఖ రైతులకు అండగా నిలుస్తోందని.. అంతర్జాతీయ మార్కెట్లో ఉద్యాన పంటలకు ఉన్న భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎగుమతుల అవకాశాలను కూడా అందిస్తుందన్నారు. వ్యవసాయ రంగంలో పెను మార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలుకార్యక్రమాలను చేపడుతోందని, ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై ఈ నెల 29వ తేదీ వరకు ప్రతీ రైతు ఇంటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి రైతులకు అవగాహన పెంచుతారన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.